


70 శాతం పూర్తి చేసినా పాడుబెట్టారు..

2017 చివర్లో రూ.160 కోట్లతో అప్పటి టీడీపీ ప్రభుత్వం సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టింది. 2019 ఎన్నికల నాటికి దాదాపు 70శాతానికి పైగా పనులను పూర్తి చేశారు. అయితే 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ రాజధానిలోని భవనాల నిర్మాణ పనులను నిలిపివేసింది. తుది మెరు గులతో ఉపయోగించుకునే అవకాశం ఉన్నా సీఆర్‌డీఏ కార్యాలయ భవనాన్ని వైసీపీ పాలకులు పాడుబెట్టారు.

అలుమ్నికి.. ఆటంకాలు

- బాపట్ల ఏజీ కళాశాలలో అనేక సమస్యలు
- నిధులు సమకూర్చడానికి పూర్వ విద్యార్థుల ఆసక్తి
- ఎన్జీ రంగా యూనివర్సిటీ పెద్దల నుంచి కనబడని చొరవ
- నేడు అలుమ్ని హౌస్ మొదటి అంతస్తు ప్రారంభోత్సవం

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

'ఆర్థికంగా నిలదొక్కుకున్న వారు మూలాలు మరిచిపోకూడదు. ఎంతోకొంత వితరణ రూపంలో ఇవ్వడం సామాజిక బాధ్యతగా భావించాలి.' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పలు వేదికలపై చెప్తుంటారు. చంద్రబాబు స్ఫూర్తితో ఎందరో పుట్టిపెరిగిన గ్రామాలకు.. విద్య నేర్పి తమను ఉన్నత స్థాయికి చేర్చిన పాఠశాల, కళాశాలకు తమవంతు బాధ్యతగా కొన్ని పనులు చేపట్టి వాటి అభివృద్ధికి దోహదపడుతున్నారు. ఈ క్రమంలో దాతలను గ్రామ పెద్దలు, విద్యా సంస్థల నిర్వాహకులు ప్రత్యేకంగా ఆదరిస్తూ అభిమానిస్తూ.. వారి పట్ల కృతజ్ఞతగా ఉంటున్నారు. అయితే ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ పెద్దల తీరు ఇందుకు భిన్నంగా ఉంది. వర్సిటీ పరిధిలోని బాపట్ల వ్యవసాయ కళాశాలలో విద్య అభ్యసించి వ్యవసాయ రంగంలోనే కాకుండా శాస్త్ర, రాజకీయ, పాలన, ఆర్థికరంగంలో తమదైన ముద్రవేసిన వారు సాగుబడిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేకంగా నిధులను సమకూరుస్తున్నారు. వారిచ్చిన రూ.2 కోట్ల విరాళాలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అలుమ్ని హౌస్ మొదటి అంతస్తు బుధవారం ప్రారంభం కానుంది. అయితే ఆయా నిధులు సమకూర్చిన పూర్వ విద్యార్థులకు వర్సిటీ నుంచి కనీస ప్రాధాన్యం దక్కడంలేదన్న విమర్శలున్నాయి. పూర్వ విద్యార్థులను ఓ చోటకు చేర్చి కళాశాల అభివృద్ధికి సహకారం కోరడంపై కూడా వర్సిటీ పెద్దల నిర్లక్ష్యంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కళాశాలకు స్వచ్ఛందంగా నిధులు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన వారి విషయంలో కనీస గుర్తింపు ఇవ్వకుండా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుండటంపై కూడా విమర్శలు వస్తున్నాయి. పోతన హాస్టల్ భవనం ఆధునికీకరణకు మాజీ ఎమ్మెల్యే పోతుల రామారావు, శ్రీహరిరెడ్డి ముందుకు రాగా వారి కోరికకు సానుకూల స్పందన లేకపోవడంతో వారు ఆ ప్రయత్నాన్ని విరమించుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థి అయిన గోవింద రాజులు నాబార్డ్ చైర్మన్‌గా ఉన్న సమయంలో కళాశాలకు అగ్రిహాబ్‌ను మంజూరు చేశారు. అయితే అప్పట్లో ఉన్న వీసీ దీనికి అంగీకరించలేదు. దీంతో ఈ అగ్రిహబ్ రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలకు తరలిపోయింది. పూర్వ విద్యార్థి ఒకరు కళాశాలలోని పెవిలియన్ ఆధునికీకరణను దాదాపు రూ.15 లక్షలు వెచ్చించారు. 1980 బ్యాచ్‌కు చెందిన హరిప్రసాద్ రైతు సమాచార కేంద్రం నిర్మాణానికి భారీ విరాళం ఇచ్చారు. ఇలా భారీ విరాళం ఇచ్చిన వారి పేర్లను సదరు విభాగాలకు పెట్టడం వల్ల మరింత మంది పూర్వ విద్యార్థులు ముందుకు రావడానికి ప్రేరణ ఇచ్చినట్లవుతోంది. కానీ ఈ విషయంలో కూడా నిబంధనల పేరుతో వారికి సముచిత గౌరవం ఇవ్వడంపై కూడా యూనివర్సిటీ నిర్లక్ష్యం ప్రదర్శించడంతో విమర్శలను (మిగతా 8వ పేజీలో)


అలుమ్ని హౌస్ ఇదే


నిర్మాణంలో ఉన్న ఏపీ సీఆర్‌డీఏ పరిపాలనా భవనం

సిద్ధమవుతున్న సీఆర్‌డీఏ భవనం

- ఇందులోనే ఏడీసీఎల్ కార్యాలయం
- జీ ప్లస్ 7గా నిర్మాణం.. నెల రోజుల్లో పూర్తి
- రాజధాని అమరావతిలో మొదటి ప్రభుత్వ భవనం ఇదే

అత్యద్భుతంగా.. ఆకర్షణీయంగా.. అత్యాధునికంగా.. సకల సౌకర్యాలతో.. అమరావతి రాజధానిలో మొట్టమొదటి ప్రభుత్వ భవనంగా సీఆర్‌డీఏ కార్యాలయం సిద్ధమవుతోంది. సీడ్ యాక్సిస్ రోడ్డుకు దక్షిణంగా ఎన్-8, ఎన్-9ల మధ్య చేపట్టిన ఈ భవనం పనులు శరవేగంగా సాగుతున్నాయి. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ భవనం మరో నెల రోజుల్లో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతోంది. రాజధాని అమరావతిలో ప్రతీ నిర్మాణం అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో...అత్యంత వైవిధ్యంగా...మరెంతో ఆకర్షణీయంగా.. ప్రత్యేకంగా కనిపించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ఈ కార్యాలయ భవనాన్ని అమరావతిలో ఓ రోల్‌మోడల్‌గా నిలిచేలా సీఆర్‌డీఏ అధికారులు నిర్మిస్తున్నారు. గత టీడీపీ హయాంలోనే 70 శాతం నిర్మాణం పనులు పూర్తి కాగా తిరిగి చంద్రబాబు గత ఏడాది ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ భవనానికి పునః శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఏప్రిల్ మూడో వారంలో రాజధాని అమరావతి పనుల పునః ప్రారంభాన్ని ప్రధాని నరేంద్ర మోదీతో ప్రారంభించే సమయానికల్లా సీఆర్‌డీఏ కార్యకలాపాలను రాజధాని నుంచే ఆరంభించాలన్న లక్ష్యంతో ఈ భవన నిర్మాణాన్ని వేగంగా చేపడుతున్నారు.

(ఆంధ్రజ్యోతి, మంగళగిరి)

ఆంధ్రుల కలల రాజధాని అమరావతిలో మొట్టమొదటి ప్రభుత్వ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైపోతుంది. రాజధాని అమరావతి నిర్మాణపనుల పర్యవేక్షణ బాధ్యతలను తలకెత్తుకున్న ఏపీ సీఆర్‌డీఏ తన ప్రధాన కార్యాలయ భవనాన్ని అన్నింటికన్నా ముందే ఏర్పాటు చేసుకునేందుకు శరవేగంగా అడుగులు వేస్తోంది. రాజధాని అమరావతిలో గవర్నమెంటు కోర్‌లో ఒక వైపుగా సీడ్ యాక్సిస్ రోడ్డు వెంబడి రాయపూడికి దగ్గర్లో సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనం జీ+సెవన్ భవనంగా.. అన్ని హంగులతో ఆకర్షణీయంగా రూపుదిద్దుకుంటుంది. సీఆర్‌డీఏకు కేటాయించిన మూడు ఫ్లోర్లకు సంబంధించి ఇంటర్నల్ వర్కులు దాదాపు 90శాతం వరకు పూర్తయ్యాయి. సీఆర్‌డీఏ కార్యాలయం ప్రస్తుతం విజయవాడలోని లెనిన్ సెంటర్‌లో, ఏడీసీ కార్యాలయం కేదారేశ్వరరావుపేటలో ఉన్నాయి. ఈ రెండు ముఖ్య కార్యాలయాలను అమరావతిలో నిర్మిస్తున్న ఈ భవన ప్రాంగణంలోకి శాశ్వత ప్రాతిపదికన తరలించనున్నారు. రెండు ప్రధాన కార్యాలయాలు ఒకేచోట ఉండటం వల్ల పరస్పర అవగాహనతో పాటు మంచి పాలనా సౌలభ్యం కూడా ఏర్పాటయ్యే అవకాశం ఉంటుంది.

నిర్మాణం ఇలా..

3.41 ఎకరాలు కేటాయించగా 1.10 ఎకరాల్లో భవనాన్ని జీ+7 రూపంలో ప్రీ కాస్ట్ విధానంలో నిర్మిస్తున్నారు. భవనం పోను మిగిలిన స్థలాన్ని ఉద్యానవనాలు, పార్కింగ్ కోసం వినియోగించేలా ప్లాన్ చేశారు. ఒక్కొక్క ఫ్లోర్‌ను 30,500 చదరపు గజాల విస్తీర్ణం (మిగతా 8వ పేజీలో)

జనం మెచ్చిన డిజైన్‌తోనే..

సీఆర్‌డీఏ కార్యాలయ భవనానికి ఔట్‌పుట్ డిజైన్‌కోసం పది రకాల డిజైన్లను రూపొందించారు. వీటిలో ఏదీ బెస్ట్ అంటూ పబ్లిక్ డొమైన్‌లో ఉంచగా ఎక్కువమంది పదో రకం వైపు మొగ్గు చూపారు. దీంతో సీఆర్‌డీఏ అధికారులు ఆ డిజైన్‌ను ఖరారు చేసి నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం ఒకటి, రెండు ఫ్లోర్లకు సంబంధించి గ్లాస్‌వర్క్ చేస్తున్నారు. భవనానికి నాలుగువైపులా ఈ గ్లాస్ వర్క్ పూర్తయిన తర్వాత భవనానికి ప్రధాన ఔట్‌లుక్‌గా ఉన్న తూర్పువైపున పదో రకం మోడల్ డిజైన్‌ను దాని మధ్యలో అమరావతికి చిహ్నంగా ఇంగ్లీషు అక్షరం ఏ ప్రతిబింబించేలా ఎలివేట్ చేస్తారు.



తప్పుకుంటారా.. తప్పిస్తారా?

- వైసీపీ డిప్యూటీ మేయర్ స్థానంపై కూటమి చూపు
- అవిశ్వాసం పెట్టేందుకు కూటమి కార్పొరేటర్లు సన్నద్ధం
- తాత్కాలిక మేయర్ అవకాశం కోసం వజ్రబాబు ప్రయత్నం
- సజీల కంటే రెండు నెలలు సీనియర్‌నని అధికారుల ఎదుట వాదన
- ఈ విషయంలో క్లారిటీ రాకుంటే సీనియర్ కార్పొరేటర్‌కు అవకాశం



గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నగర పాలకులపై అవిశ్వాసం ప్రకటించాలంటే నాలుగేళ్ళు ఆగాలనే నిబంధన మంగళవారంతో ముగిసింది. దీంతో మేయర్, డిప్యూటీ మేయర్లపై ఇక ఏ క్షణాన్నైనా అవిశ్వాసం ప్రకటించే అవకాశం వచ్చింది. అయితే కావటి మనోహర్‌నాయుడు స్వచ్ఛందంగా రాజీనామా చేయడంతో కూటమి నేతలకు మేయర్‌పై అవిశ్వాసం పెట్టే శ్రమ తప్పింది. ఇక డిప్యూటీ మేయర్లుగా ఇద్దరు వ్యవహరిస్తుండగా ఒకరు టీడీపీ పక్షానే ఉన్నందున వైసీపీకి చెందిన రెండో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబుపై కూటమి నేతలు దృష్టి సారించారు. నూతన మేయర్ ఎన్నిక అంశం ప్రక్రియ పూర్తి కాగానే వైసీపీ కార్పొరేటర్ల బలం సింగిల్ డిజిట్‌కు చేరే అవకాశం ఉన్నందున మేయర్ కావటి లాగే వైసీపీ డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు కూడా రాజీనామా చేసి తప్పుకుంటారని కూటమి కార్పొరేటర్లు భావిస్తున్నారు. ఒక వేళ బాలవజ్రబాబు తప్పుకోని పక్షంలో అవిశ్వాసం ప్రకటించి ఆయన్ను తప్పించేందుకు సన్నద్ధమవుతున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బాలవజ్రబాబు వ్యవహారశైలి వివాదాస్పదంగా ఉండేది. అటు కూటమి పక్షాన ఉన్న కార్పొరేటర్లకే కాకుండా నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు కూడా గుర్రుగా ఉన్నారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలోనూ ఆయన అధికారులను అవమానించారని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు సమావేశం నుంచి ఆగ్రహంతో వెళ్ళిపోయారు. కాగా డిప్యూటీ మేయర్ బాలవజ్ర బాబును దింపేందుకు కూటమి కార్పొరేటర్లు కసరత్తు చేస్తుండగా మరో వైపు అతను తాత్కాలిక మేయర్ పదవి కోసం ప్రయత్నిస్తున్నారు. కొద్ది రోజులైనా మేయర్ పీఠంపై కూర్చొనేందుకు ప్రయత్నిస్తున్నారు. డిప్యూటీ మేయర్ సజీల కంటే తాను రెండు నెలలు ముందు డిప్యూటీ మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేశానని, అందువల్ల తాత్కాలిక మేయర్ పదవి తనకే ఇవ్వాలని లేకుంటే కోర్టుకు వెళతానని అధికారులను బాలవజ్రబాబు బెదిరించినట్లు తెలిసింది. దీంతో వీరిలో ఎవరిని తాత్కాలిక మేయర్‌గా నియమించాలో సూచించాలని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళారు. కాగా తాత్కాలిక మేయర్ నియామకంలో సీనియార్టీ అనే నిబంధన ఏమీ లేదని నగరపాలక సంస్థ ఉన్నతాధి కారులు పేర్కొం టున్నారు. అయితే ఆనవాయితీ ప్రకారం గతంలో పాలక మండలిలో ఉన్న వారిలో సీనియర్ కార్పొరేటర్‌ను గుర్తించి గౌరవపూర్వకంగా వారికి ఆ అవకా శం కల్పించడం జరిగేదని చెబుతున్నా రు. ఒక వేళ డిప్యూటీ మేయర్‌లలో సీని యర్, జూనియర్ అంశం తలెత్తే పక్షంలో పాత విధానంలోనే ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్లలో సీనియర్ కు అవకాశం కల్పించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు.డిప్యూటీ మేయర్లుగా ప్రస్తుతం వ్యవహరిస్తున్న ఇద్దరూ కూడా తొలి సారి కార్పొరేటర్లుగా ఎన్నికైన వారే. ఆ ఆనవాయితీ పాటించాల్సి వచ్చే పక్షంలో ప్రస్తుతం ఉన్న కార్పొరేటర్లలో వేములపల్లి శ్రీరామ్‌ప్రసాద్(బుజ్జి) సీనియర్‌గా చెప్పవచ్చు. ఆయన 2005లో ఒక పర్యాయం. 2021లో రెండో పర్యాయం కార్పొరేటర్‌గా గెలుపొంది పాలక మండలిలో కొనసాగుతున్నారు. ఇప్పుడు కూటమి పక్షాన ఉన్న కార్పొరేటర్లలో ఎవరూ కూడా రెండో సారి గెలుపొందిన వారు లేరు. రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాలతో తాత్కాలిక మేయర్ అంశానికి తెరపడనున్నది.

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 (బుధవారం సాయంత్రం)
సహరి : 4.56 (గురువారం ఉదయం)

కుటుంబమంతా ఒక పోలింగ్ బూత్‌లోనే..

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రానున్న ఎస్ఎస్ఆర్‌కు ముందుగానే పైలట్‌గా పట్టణాల్లో ఒక పోలింగ్ బూత్‌లో ఓటర్లు డోర్ టూ డోర్ పరిశీలన చేసి ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే పోలింగ్ బూత్‌లో ఉండేలా చేయాలని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు కార్డులకు డోర్ నంబర్లు సక్రమంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు కార్డు, ఆధార్ కార్డుకు అనుసంధానం అంశంపై ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఓటరు జాబితాలో చనిపోయిన వారి ఓట్లు, డబుల్ ఎంట్రీ ఓట్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం బీఎల్వోలు తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. బీఎల్వోలకు పూర్తిస్థాయిలో శిక్షణలు అందించి, క్షేత్ర స్థాయిలో సక్రమంగా విధులు నిర్వహించేలా ఈఆర్వోలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ మల్లేశ్వరి, ఏఈఆర్వోలు, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

తొమ్మిది నెలలు.. ముగ్గురు సీఐలు

- పట్టాభిపురం సీఐ మళ్లీ వీఆర్‌కు
- విధుల్లో చేరిన గంటల వ్యవధిలోనే వెనక్కి
- మధుసూదనరావు పోస్టింగ్‌పై తీవ్ర విమర్శలు
- నియామకాలపై విమర్శలు.. రద్దుతో అభాసుపాలు

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గత ఆది వారం రాత్రి పట్టాభిపురం సీఐగా వీఆర్ నుంచి వచ్చి బాధ్యతలు తీసుకున్న మధుసూదనరావు తిరిగి మంగళవారం వీఆర్‌కే వెళ్లారు. షరామా మూలుగానే ఈ నియామకంపై విమర్శలు వెల్లు వెత్తాయి. గతంలో వైసీపీ తొత్తుగా.. నాటి సీఐడీ అదనపు డీజీ సునీల్ కుమార్‌కు అత్యంత ఆప్తుడైన మధుసూదనరావుకు పోస్టింగ్‌పై టీడీపీ కార్యకర్తల నుంచి నేతల వరకు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించిన ఒక్కరోజు వ్యవధిలోనే ఆ నియామకాన్ని రద్దు చేశారు. వైసీపీకి తొత్తులుగా వ్యవహరిస్తూ టీడీపీ కార్యకర్తలపై లాఠీచార్జీలు, తప్పుడు కేసులతో వేధించిన పోలీసు అధికారులకు పోస్టింగ్స్‌పై ఆ పార్టీ శ్రేణులు తొలినుంచి మండిపడుతున్నాయి. అయినా గడిచిన కొద్ది నెలలుగా నాయకులను ప్రసన్నం చేసుకున్న వారికే పోస్టింగ్స్ దక్కుతున్నాయని తెలుస్తోంది. ఇందులో భాగంగానే పట్టాభిపురం సీఐగా మధుసూదనరావు నియామకం జరిగినట్లు టీడీపీ శ్రేణులు భావించాయి. వైసీపీ హయాంలో నగరంపాలెం సీఐగా వారికి తొత్తుగా వ్యవహరించడమే కాకుండా టీడీపీ కార్యకర్తలనే కాక రఘు రామ కృష్ణరాజు లాంటి అనేక మందిని ఉతికి ఆరేసిన నాటి సీఐడీ అదనపు డీజీ సునీల్‌కుమార్‌కు మధుసూదనరావు అత్యంత ఆప్తుడని సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తాయి. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టాభిపురం సీఐగా నియమితులైన కిరణ్ ఓ వివాదంలో ఇరుక్కోవడంతో నెల రోజులకే బదిలీ చేశారు. ఆయన స్థానంలో వీరేంద్రబాబును నియమించారు. ఆరు నెలలు తిరక్కముందే ఆయనను మార్చి వీఆర్‌లో ఉన్న మధుసూదనరావును నియమించడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఆదివారం రాత్రి ఆదేశాలు రాగా హడావుడిగా విధుల్లో చేరారు. ఈ నియామకంపై విమర్శలు రావడంతో ప్రభుత్వ ఉన్నత వర్గాలు దిద్దుబాటు చర్యలు తీసుకున్నాయి. దీంతో అధికారులు ఆయనను వీఆర్‌కు పంపుతూ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. వాస్తవానికి ప్రత్యక్ష రాజకీయాలకు సంబంధం లేని రాష్ట్ర స్థాయిలో అత్యంత కీలకమైన నామినేటెడ్ చైర్మన్‌గా కొద్ది నెలల క్రితమే నియమితులైన ఓ వ్యక్తితో సీఐ మధుసూదనరావుకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీంతో ఆ చైర్మన్ సిఫార్సు మేరకే పట్టాభిపురం సీఐగా మధుసూదనరావుకు పోస్టింగ్ సాధ్యమైనట్లు తెలుస్తోంది. ఈ పోస్టింగ్‌పై జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు సైతం తమ అయిష్టతను వ్యక్తం చేస్తూ అధిష్ఠానానికి ఫిర్యాదులు చేసినట్లు సమాచారం. ఈ పరిస్థితుల్లో ఈ వ్యవహారం మరింత వివాదాస్పదం కాకుండా ప్రభుత్వ వర్గాలు దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించాయి. కేవలం 9 నెలల వ్యవధిలో పట్టాభిపురం స్టేషన్‌కు ముగ్గురు సీఐలు మారారు. ఒకరు ఒక్క రోజు... మరొకరు ఆరు నెలలు.. ఇంకొకరు నెల రోజులు మాత్రమే విధులు నిర్వహించారు. ముగ్గురు సీఐలను బదిలీ చేయడం చూస్తుంటే పోస్టింగ్స్‌లో జరుగుతున్న అలసత్వం స్పష్టంగా కనిపిస్తోంది. నాటి వైసీపీ ప్రభుత్వంలో చట్ట విరుద్ధంగా వ్యవహరించిన అనేకమంది పోలీస్ అధికారులు ఈ ప్రభుత్వంలోనూ పోస్టింగ్స్ తెచ్చుకోవడంలో సఫలీకృతం అవుతుండటమే వివాదాస్పదంగా మారుతుంది. పోస్టింగ్స్ ఇచ్చే సమయంలో గుడ్డిగా నిర్ణయాలు తీసుకుని ఆ తర్వాత పార్టీ శ్రేణుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమైన తర్వాత వారిని వెనక్కి పంపుతుండటంతో పోలీసు పాలన అభాసుపాలు అవుతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆరోగ్య శాఖలో అవినీతి కంపు

- నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు
- గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన అధికారి లీలలు
- స్పెషల్ చీఫ్ సెక్రటరీ కి ఫిర్యాదు చేసిన యూనియన్ నేతలు

6

మండల పరిషత్ నిధుల పెంపు

- 15 శాతం నుంచి 20 శాతానికి పెంపు
- జీవో 25 విడుదల చేసిన పీఆర్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి

రైళ్ల సమయ పాలనలో నెంబర్ 10

- దేశంలోనే గుంటూరు రైల్వే డివిజన్‌కు అరుదైన ఘనత

8

వాట్సాప్ పాలనతో కొత్త సంస్కరణలకు నాంది

● చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు



అసెంబ్లీలో మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

వినుకొండ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక తీసు కొచ్చిన వాట్సాప్ పాలనతో కొత్తసంస్కరణలకు నాంది పలికిందని, వాట్సాప్ ద్వారానే 400 సేవలు అందించడంతో దేశంలోనే ఆంధ్రప్ర దేశ్ ఆదర్శంగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. బడ్జె ట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ మనమి త్ర ద్వారా ప్రజలకు మంచి మిత్రుడిగా సేవలు అంది స్తున్నందుకు మంత్రి లోకేశ్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. తక్కువ చదివిన వారు కూడా ఈజీగా ఆపరేట్ చేసుకునేలా ఈ సేవలు ఉండటం అభినందనీయమన్నారు. ఇది తప్పనిసరిగా కోట్లమంది ప్రజలకు ఉపయోగపడుతుందని, పారదర్శకత, సుపరిపాలన, అవినీతి నియంత్రణలో ఎంతో మేలు చేస్తుందన్నారు. అధికా రుల్లో జవాబు దారీతనం పెరుగుతుందని, ప్రజలకు వేగంగా సేవలు అందు తాయని, దరఖాస్తు నుంచి పరిష్కారం వరకు అన్నీ నిర్ణీత సమయంలో పూర్తవుతాయని ఈ సందర్భంగా జీవీ తెలిపారు.

మండల పరిషత్ నిధుల పెంపు

● 15 శాతం నుంచి 20 శాతానికి పెంపు

● జీవో 25 విడుదల చేసిన పీఆర్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి



గుంటూరు సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మండల ప్రజా పరిషత్తుల పంట పండింది. ఇప్పటి వరకు కేటాయిస్తున్న నిధుల శాతాన్ని కూటమి ప్రభుత్వం ఆసాంతం పెంచేసింది. ఇప్పటివరకు మండల పరిషత్తులకు మొత్తం నిధుల్లో 15 శాతం మాత్రమే కేటాయించే వారు. గ్రామ పంచాయతీలకు 70 శాతం, జిల్లా పరిషత్‌లకు 15 శాతం నిధులను కేటాయించే వారు. అయితే జిల్లా పరిషత్‌లకు కేటాయించే 15 శాతంలో 5 శాతం కోత పెట్టి, మండల పరిషత్తుల వాటాను 20 శాతానికి పెంచేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. దానివల్ల ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మండల పరిషత్తు లకు ఎనలేని ప్రయోజనం చేకూరనుంది. ఈ నిర్ణయం వల్ల మండల పరిషత్‌లు ఆర్థికంగా బలోపేతం కావటంతో పాటు, మండల స్థాయిలో అభివృద్ధి పరుగులు పెడుతుంది.

ఆరోగ్య శాఖలో అవినీతి కంపు

● నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు

● గత ప్రభుత్వంలో చక్రం తిప్పిన అధికారి లీలలు

● స్పెషల్ చీఫ్ సెక్రటరికి ఫిర్యాదు చేసిన యూనియన్ నేతలు



గుంటూరులోని వైద్య, ఆరోగ్యశాఖ ఆర్‌డీ కార్యాలయం

గుంటూరు సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మారినా ఆరోగ్యశాఖలోని లంచావతారుల లీలలు మాత్రం ఆగలేదు. గుంటూరులోని ఆరోగ్య శాఖ ఆర్డీ (రీజనల్ డైరెక్టర్)కార్యాలయంలో అవినీతి ఏరులై పారుతుందన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో కృష్ణాజిల్లా వైసీపీ నేతలను అడ్డంపెట్టుకుని పెట్రేగిపోయిన అధికారులు ఇప్పుడు కూడా అదే పంథాను కొనసాగిస్తున్నట్లుగా విమర్శలు వస్తున్నాయి. అందిన కాడికి పుచ్చుకొని అడిగిన చోటికి బదిలీ చేసేందుకు చివరకు జీఓలను కూడా పూర్తిగా పక్కన పెట్టేస్తున్నట్లు తెలుస్తుంది. కార్యాలయంలోని ముఖ్య అధికారిణి సైతం ఈ విషయాల్లో పక్కదారి పట్టించి బదిలీ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు చెబుతున్నారు. వైసీపీకి పూర్తి అనుకూలంగా ఉన్న అధికారి ఆర్డీ కార్యాలయంలో చక్రం తిప్పుతున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల యూనియన్ నేతలు స్పెషల్ చీఫ్ సెక్రటరిని కలిసి ఫిర్యాదు చేశారు. సదరు అధికారి చేసిన అక్రమాలకు సంబంధించిన ఆధారాలను అందజేశారు.

- ❖ వేమలూరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు సూపర్‌వైజర్‌లను (మగ) నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేయడం జరిగింది.
- ❖ ఓజిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్‌ను జీవోకు విరుద్ధంగా పునర్విభజన పేరుతో ప్రకాశం జిల్లా గిద్దలూరుకు బదిలీ చేయడం జరిగింది.
- ❖ కౌన్సెలింగ్ ప్రక్రియలో సీనియార్టీ జాబితా ఉన్న ఖాళీలు ముందుగానే ప్రకటించవలసినది. కానీ వాటన్నిటిని గోప్యంగా ఉంచి ఉద్యోగులను బలవంతంగా వివిధ ప్రాంతాలకు బదిలీ చేయటం జరుగుతుంది. ఆ తర్వాత ఉద్యోగులను వారికి అనుకూలమైన ప్రదేశంలో బదిలీ చేసేందుకు ముడుపులు చెల్లించాల్సి వస్తుంది. ఉదాహరణకు ఒక హెల్త్ విజిటర్‌ను సుదూర ప్రాంతానికి బదిలీ చేశారు. ఆమెకు రాపూర్‌లో తిరిగి పోస్టింగ్ ఇచ్చేందుకు ఎక్కువ మొత్తంలో నగదు తీసుకున్నారు. మైపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఎంపీహెచ్‌ఈఓ బదిలీ విషయంలో కూడా అదే రీతిగా చేశారని ఆరోపించారు.
- ❖ జీవో నెంబర్ 32 ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పునర్విభజన జరగాల్సింది. దానికి విరుద్ధంగా పునర్విభజన ప్రక్రియ చేపట్టారు. ఒక ఎంపీహెచ్‌ఈఓను గురజాల నుంచి సత్తెనపల్లికి నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారని వారు ఆరోపించారు.
- ❖ జీవో నెంబర్ 143 ప్రకారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒకరి కన్నా ఎక్కువ సంఖ్యలో సంబంధిత క్యాడర్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను మాత్రమే సిబ్బంది లేని ప్రాంతానికి బదిలీ చేయాల్సి ఉంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సింగిల్ కేడర్‌లో పనిచేస్తున్న సూపర్‌వైజర్లను లక్షల రూపాయలు పుచ్చుకుని వేరే చోటికి బదిలీ చేయటం జరిగిందని ఆరోపించారు.
- ❖ జీవో నెంబర్ 32 ప్రకారం సీహెచ్‌వో, ఎంపీహెచ్‌ఈవోల కౌన్సెలింగ్ లో 3:1 నిష్పత్తిని పాటించాల్సింది. అందుకు విరుద్ధంగా కౌన్సిలింగ్ నిర్వహించి ఉత్తర్వులు జారీ చేశారు.
- ❖ రీ- డిప్లెయిమెంట్ పేరుతో దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ధూపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ అయిన ఉద్యోగిని, మనుగడలో లేని నిడుముక్కల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు. నెల్లూరు జిల్లాకు చెందిన మరో హెల్త్ ఎడ్యుకేటర్‌ను ఇంకా ప్రారంభం కాని గుంటూరు జిల్లా మందడం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీ చేశారు.
- ❖ డిప్యుటేషన్‌లు రద్దు చేయమని స్పెషల్ చీఫ్ సెక్రటరి ఇచ్చిన ఉత్తర్వులను రీజనల్ డైరెక్టర్ కార్యాలయం లెక్క చేయలేదు.ఫిబ్రవరి నెలలో నెల్లూరు జిల్లా నుంచి హెల్త్ సూపర్‌వైజర్‌ను సంతమాగులూరుకు డిప్యుటేషన్ వేశారు. ఒంగోలు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్‌వైజర్‌ను పల్నాడు జిల్లా దాచేపల్లికి డిప్యుటేషన్ వేశారు. నెల్లూరు జిల్లా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్‌వైజర్‌ను పల్నాడు జిల్లా కోటప్పకొండ ప్రాథమిక కేంద్రానికి డిప్యుటేషన్ వేశారు.
- ❖ పబ్లిక్ హెల్త్ నర్స్ పదోన్నతుల్లో కూడా చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలు ఉన్నాయి. నెల్లూరు జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రిలో పని చేస్తున్న హెడ్ నర్సుకు సుప్రీంకోర్టు ఉత్తర్వులను కాదని నోషనల్ సీనియార్టీని జారీ చేశారని వారు ఆరోపించారు. తుళ్లూరులో విధులు నిర్వహిస్తున్న హెల్త్ సూపర్‌వైజర్ కోసం లేని ఆర్‌ఓఆర్ పాయింట్‌ను సృష్టించి పదోన్నతి కల్పిం చేందుకు రంగం సిద్ధం చేశారని సమాచారం.

ఉచిత విద్యుత్‌తో చేనేత కుటుంబాలకు ఊరట

◆ హామీని నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేశ్

◆ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య

◆ చేనేతకు ఉచిత విద్యుత్‌పై సర్వత్రా హర్షం



చేనేత కార్మికులకు మిఠాయిలు పంచుతున్న నందం అబద్దయ్య, ధనుంజయరావు తదితరులు

మంగళగిరి సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): చేనేత కార్మికుల నివాసాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో చేనేత కుటుంబాలకు ఆర్థికంగా ఊరట కలుగుతుందని ఏపీ పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. చేనేత కార్మికులకు, పవర్‌లూమ్స్‌కు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రివర్గం ఆమోదం తెలపడం పట్ల చేనేత వర్గాల్లో ఆనందం వెల్లివిరిసింది. మంగళగిరి పట్టణంలోని 19, 20, 21, 22, 24, 26 వార్డుల్లో మంగళవారం సంబరాలు నిర్వహించారు. మగ్గాల షెడ్లలో కేకు కట్ చేసి చేనేత కార్మికులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అబద్దయ్య మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర వ్యాప్తంగా 93 వేల మంది చేనేత కార్మికుల గృహాలు, 10,534 పవర్‌లూమ్ యూనిట్లకు లబ్ధి కలుగుతుందని చెప్పారు. తొలినుంచి టీడీపీ ప్రభుత్వం చేనేతలకు అండగా నిలుస్తుందని, గతంలో నూలు, రంగులపై సబ్సిడీ, చేనేత సహాయ నిధి, పొదుపు నిధి, రంగుల కోసం రూ.25 కోట్లు, మూలధనం కింద రూ.30 కోట్లు, మరమగ్గాలకు 50 శాతం రాయితీకి రూ.80 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. 50 ఏళ్లు దాటిన చేనేత కార్మికులకు రూ.2 వేల చొప్పున 1.11 లక్షల మందికి పింఛన్ ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కూటమి ప్రభుత్వం చేనేతలకు మేలు చేస్తుందన్నారు. మంత్రి నారా లోకేశ్ సారధ్యంలో చేనేత రంగానికి పూర్వవైభవం రాబోతుందని చెప్పారు. 2024 నుంచి రాష్ట్రంలో చేనేత కార్మికులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ పించన్ల భరోసా పథకం, త్రిఫ్ట్ ఫండ్, క్లస్టర్ల అభివృద్ధి, ముడి పదార్థాల సరఫరా, చేనేత మార్కెటింగ్ వంటి అంశాలపై దృష్టి సారించిందని తెలిపారు. ఎన్నికల ముందు చేనేతలకు ఇచ్చిన హామీని నెరవేర్చడం పట్ల సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో టీడీపీ నేతలు జంజనం వెంకట సుబ్బారావు, కందుల నాగార్జున, కారంపూడి అంకమ్మ రావు, వింజమూరి ఆషాబాల, పడవల మహేష్, దామర్ల బిక్షారావు, ఒడిశా నరేష్, జంజనం శ్రీనివాసరావు, నందం బాబూరావు, వంగర రమేష్, కాశిన కొండలు, బలభద్ర రమేష్, పూట్ల శ్రీమన్నారాయణ, వుద్దంటి గాంధీ, గంజి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. మంగళగిరి రెండు రామమందిరాల వద్ద చేనేత మగ్గాల షెడ్డు వద్ద టీడీపీ పద్మశాలి సాధికార సమితి సభ్యుడు జొన్నాదుల బాలకృష్ణ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ కాండ్రు శ్రీనివాసరావు, గోవాడ దుర్గారావు, వాకా మాధవరావు, వంగర లక్ష్మయ్య, రుద్ర మురళి, తన్నీరు కృష్ణ, గోసాల రాఘవ, కొల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

22న చలపతి 30ఏళ్ల మహోత్సవం

తాడికొండ, మార్చి 18(ఆంధ్రజ్యోతి): చలపతి ఎడ్యుకేషన్ సొసైటీ 30 ఏళ్ల మహోత్సవం ఈనెల 22వ తేదీన ఘనంగా నిర్వహిస్తున్నట్లు విద్యాసంస్థల చైర్మన్ వైవీ ఆంజనేయులు తెలిపారు. మంగళవారం మోతడక ఇంజనీరింగ్ కళాశాలలో చలపతి మహోత్సవం పోస్టర్స్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19, 20, 21, 22 తేదీల్లో సాంకేతిక, క్రీడా, సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22న జరిగే చలపతి మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ హీరాలాల్ సమారియా, ఏపీ మాజీ డీజీపీ ఎం మాలకొండయ్య, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో చలపతి విద్యాసంస్థల కార్యదర్శి వై సుజిత్‌కుమార్, డైరెక్టర్స్ డీ వినయ్‌కుమార్, కే శ్రీనివాసరెడ్డి, జీ సుబ్బారావు, ప్రిన్సిపాల్స్ నాగ శ్రీనివాసరావు, ఎం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చలపతి మహోత్సవం పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైవీ ఆంజనేయులు, కళాశాలల అధ్యాపకులు

1,33,222 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 1,28,999 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 1,33,222 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 63,975 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	9500	13000
నంబరు. 5	10000	13500
273	10000	13000
341	10500	14500
4884	10000	12000
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	--	--

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
షార్క్-1	10500	13800
బంగారం	11000	12500
బ్యాడిగి 355	--	--
సింజెంటా బ్యాడిగి 5531	10000	13500
దేవనూరు డీలక్స్	--	--
ఆర్మూరు	11000	13300
తాలుకాయలు	5000	7500

బాలికపై అత్యాచారం

● ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన వైనం

● బాలిక కుటుంబసభ్యుల దాడిలో నిందితుడికి తీవ్రగాయాలు

● అపస్మారక స్థితిలో నిందితుడు.. జీజీహెచ్‌లో చికిత్స

వట్టిచెరుకూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): వట్టిచెరుకూరు పంచాయతీ పరిధి లోని బాలికపై అత్యాచారం జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో సోమవారం సాయంత్రం బాలిక కుటుంబసభ్యులు నిందితుడి గా భావిస్తున్న వ్యక్తిపై దాడి చేయగా తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. నిందితుడైన అదేకాలనీకి చెందిన థామస్ (55) బాలికపై అత్యాచారం చేశాడని సోమవారం సాయంత్రం 7గంటల సమయంలో వట్టిచెరుకూరు పోలీసులకు బాలిక కుటుంబసభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో బాలికపై అత్యాచారం, నిందితుడిపై దాడి ఘటన వెలుగులోకి వచ్చింది. సీఐ రమానాయక్, ఎస్ఐ సుబ్బారావు ఇతర సిబ్బంది అప్రమత్తమై నిందితుడు గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్టు ధ్రువీకరిం చుకున్నారు. ఈనెల 14వ తేదీన ఎవ్వరూ లేని సమయంలో ఇంటి పక్కనే ఉన్న థామస్ అనే 55 సంవత్సరాల వ్యక్తి బాలికపై అత్యాచారం చేశాడు. రెండు రోజులుగా బాలిక అనారోగ్యంతో ఉండటాన్ని కుటుంబసభ్యులు గమనించి ఆ బాలికను అడగ్గా జరిగిన సంఘట నను వివరించింది. దీంతో బాలిక కుటుంబసభ్యులు థామస్‌పై దాడి చేయగా తీవ్రంగా గాయపడ్డాడు. అతడి కుటుంబసభ్యులు వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన తరువాత బాలిక కుటుంబస భ్యులు అతడిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలికను చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. ఈ కేసును దిశ డీఎస్పీ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతున్నట్టు వట్టిచెరుకూరు పోలీ సులు వెల్లడించారు. అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై పోక్సో నిందితుడి పై దాడికి పాల్పడిన బాలిక కుటుం బసభ్యులపై కేసులు నమోదు చేసినట్టు పోలీసులు పేర్కొన్నారు. నిందితుడైన థామస్ పరిస్థితి ఆందోళనకరంగా ఉందని పోలీసులు తెలిపారు.

ఏఎన్‌యూ దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

పెదకాకాని, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యాసంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31వ తేదీతో ముగుస్తుందన్నారు. వివరాలను ఏఎన్‌యూ దూర విద్య కేంద్రం (**www.anucde.info**) అధికారిక వెబ్‌సైట్ నుంచి, ఫోన్ నంబర్స్ 98484 77441, 0863-2346323లో సంప్రదించవచ్చని వెంకటేశ్వర్లు తెలిపారు.

గాజుల్లంక ఇసుక రీచ్‌లో మైనింగ్ అధికారుల తనిఖీలు

కొల్లూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : గాజుల్లంక ఇసుక రీచ్‌ను మైనింగ్ అధికారులు పరిశీలించారు. మంగళవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన 'ఆగని ఇసుక దందా' శీర్షికపై స్పందించిన బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఇసుక రీచ్‌లను పరిశీలించి నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మైనింగ్ శాఖ అసిస్టెంట్ జియాలజిస్టు ఫణికుమార్ తన సిబ్బందితో కొల్లూరు మండలంలోని గాజుల్లంక ఇసుక రీచ్‌లో జరిగిన తవ్వకాలను పరిశీలించారు. పరిశీలన నిమిత్తం అధికారులు గోప్యత పాటించారు. ఒక యంత్రాన్ని సీజ్ చేసి సంబంధిత వివరాలను అందించి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఇచ్చారు. పరిశీలనలో గుర్తించిన అంశాలను జిల్లా స్థాయి ఇసుక కమిటీకి నివేదిక అందించి వారి ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.



ఇసుక రీచ్‌లో జరిగిన తవ్వకాలను పరిశీలిస్తున్న మైనింగ్ అధికారులు

మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు(విద్య),మార్చి 18(ఆంధ్రజ్యోతి): మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు మైనార్టీ సంక్షేమశాఖ జిల్లా అధికారి షేక్ మహబూబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో 5,6,7,8, తరగతులతోపాటు జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 25లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల చేసుకోవాలని సూచించారు. స్థానిక పొన్నూరు రోడ్డులోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశానికి ఏ బాలశ్రీ(8712625039), నంది వెలుగు రోడ్డులోని మైనార్టీ బాలుర పాఠశాలలో ప్రిన్సిపాల్ జయప్రకాశ్ (8712625038), మైనార్టీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ పీ సాంబ శివరావు(9652569140)ను సంప్రదించాలని షేక్ మహబూబ్ తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.35 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

బాలల సంరక్షణ పథకాలు సక్రమంగా అమలు చేయాలి

● కలెక్టర్ నాగలక్ష్మి

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాలల సంరక్షణ పథకాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేసి సత్ఫలితాలు సాధించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల రక్షణ చర్యలు సక్రమంగా అమలు కోసం ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. బడి బయట బాలలను వెంటనే పాఠశాలలో చేర్పించాలని, కౌమార బాలలు బడి మానేయకుండా నిరంతరం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పర్యవేక్షించాలని విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీ ఎం.ఉమాదేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి, జిల్లా పంచాయతీ అధికారి సాయికుమార్, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు, మెప్మా పీడీ విజయలక్ష్మి, విభిన్న ప్రతిభావంతులు ఏడీ సువార్త, జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి సంజీవరావు పాల్గొన్నారు.

అధికారంతో విర్రవీగిన మేయర్ మనోహర్

● జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె ధ్వజం


మాట్లాడుతున్న గాదె, బోనబోయిన తదితరులు

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగర మేయర్‌గా రాజీనామా చేసిన కావటి మనోహర్ కనీసం రాజీనామా సమయంలోనైనా హుందాగా ప్రవర్తించి ఉంటే బాగుండేదని, తనకు ప్రోటోకాల్ పాటించడం లేదని, అవమానపరుస్తున్నారని మీడియా ముందు మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు విమర్శించారు. లాడ్జి కూడలిలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గతంలో అధికారం నెత్తికెక్కించుకొని నడిరోడ్లపై ఎమ్మెల్యేలతో కలసి కర్రలు పట్టుకొని ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలపై దాడులు చేసినప్పుడు మేయర్‌కు ప్రోటోకాల్ గుర్తుకు రాలేదా? అని గాదె నిలదీశారు. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ త్వరలో సమావేశం ఏర్పాటు చేసుకొని చర్చించి నగర మేయర్, డిప్యూటీ మేయర్ అభ్యర్థుల ఎంపిక చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్య, రాష్ట్ర కార్యదర్శి నాయబ్ కమాల్, చందు సాంబశివరావు, జనసేన కార్పొరేటర్లు యర్రంశెట్టి పద్మావతి, దాసరి లక్ష్మీదుర్గ, కొర్రపాటి నాగేశ్వరరావు, చట్టాల త్రినాథ్, పత్తి భవనారాయణ పాల్గొన్నారు.

సమాజంలో ఆడపిల్లల నిష్పత్తి పెంచాలి : డీఎంహెచ్‌వో


ప్రసంగిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు మెడికల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం అమలు చేయడం వైద్యుల బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.విజయలక్ష్మి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో మంగళవారం 'గర్భస్థ పూర్వ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం' (పీసీపీఎన్‌డీటీ యాక్ట్)పై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు, గైనకాలజిస్టులు, జిల్లా మల్టీ మెంబర్ అప్రాపియేట్ అథారిటీ సభ్యులు, సలహా సంఘం సభ్యులకు నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి గైనకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పీ.జయంతి మాట్లాడుతూ ఆడ పిల్లల పట్ల వివక్ష చూపడం తగదన్నారు. అనంతరం స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు నిర్వహించాల్సిన రిజిస్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు పంపాల్సిన రిపోర్టులు, పాటించాల్సిన నియమ, నిబంధనలు వివరించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నాగమణి మాట్లాడుతూ పీసీ పీఎన్‌డీటీ చట్టం నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏ శ్రావణ్‌బాబు, తెనాలి డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నపూర్ణ, డెమో ఏ జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేయడం అభినందనీయం

● మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు

గుంటూరు(తూర్పు), మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర యూనిట్‌గా పరిగణించి ఎస్సీ వర్గీకరణ చేయడం అభినందనీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాదు అన్నారు. అరండల్‌పేటలో మంగళవారం ఆయన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ రాజకీయ పార్టీలు, దళిత, బహుజన, ప్రజా సంఘాలు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలిపాయన్నారు. ఈ అంశంపై వైసీపీ ఇంత వరకు తన వైఖరి చెప్పకపోవడం దారుణమన్నారు. ఎంజేఎస్ఎస్ అధ్యక్షుడు చావలి బాలస్వామి మాట్లాడుతూ వర్గీకరణ చేసినందుకు యావత్తు మాదిగ సామాజిక వర్గం తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. మాదిగ జనసేవా సమితి నాయకుడు అత్తోట జోసెఫ్ కుమార్ మాట్లాడుతూ వర్గీకరణతో విద్య, ఉద్యోగ రంగాల్లో సామాజికపరంగా మాదిగలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, ఏసుదాసు, సొపాటి రమేష్ పాల్గొన్నారు.

గుంటూరు తూర్పు తహసీల్దార్‌గా సుభాని

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గుంటూరు తూర్పు తహసీల్దార్‌గా నియమితుడైన షేక్ మహబూబ్ సుభాని బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. కొన్ని నెలల నుంచి మెడికల్ లీవ్‌లో ఉన్న సుభానిని గుంటూరు తూర్పు మండలానికి నియమిస్తూ రెండు రోజుల క్రితం కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తూర్పు తహసీల్దార్‌గా ఉన్న నగేష్‌ని ప్రభుత్వ సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేసేందుకు రిలీవింగ్ చేశారు.

అరసం అభ్యున్నతికి రాజ్‌రామ్ సేవలు ఎనలేనివి

● కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ

గుంటూరు(తూర్పు), మార్చి 18(ఆంధ్రజ్యోతి): అరసం అభ్యున్నతికి పరుచూరి రాజారామ్ చేసిన కృషి మరువలేనిదని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. అమరజీవి పరుచూరి రాజ్‌రామ్ 85వ జయంతి సభ, సాహితీ సత్కార సభ మంగళవారం బృందావన్‌గార్డెన్స్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ కార్యాలయంలో జరిగింది. సభకు అరసం జిల్లా అధ్యక్షుడు వల్లూరి శివప్రసాదు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అరసం ఆరవ మహాసభలకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రాజారామ్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దక్షిణామూర్తి మాట్లాడుతూ పరుచూరి రాజారామ్ పురస్కారం దక్కడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సత్కార ప్రదాత పరుచూరి అజిత చేతుల మీదగా దక్షిణామూర్తికి పరుచూరి రాజారామ్ పురస్కారం అందజేశారు. కార్యక్రమంలో అరసం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, సభ్యులు సీహెచ్ సింగా తదితరులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

గుంటూరు(విద్య),మార్చి 18(ఆంధ్రజ్యోతి): యువత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య కె.గంగాధరరావు సూచించారు. టీజేపీఎస్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రతిభా పురస్కారాల పంపిణీలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి కెవి బ్రహ్మం, ప్రిన్సిపాల్ అనితాదేవి, వైస్ ప్రిన్సిపాల్ భానుమురళీ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సోమువీర్రాజుకు అభినందనలు

గుంటూరు(తూర్పు), మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్సీగా నియమితులైన బీజేపీ సీనియర్ నాయకులు సోమువీర్రాజును మంగళవారం తాడేపల్లిలో ఆయన నివాసంలో గుంటూరు జిల్లా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా వారిని కలిసి శాలువతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, సీనియర్ నాయకులు నేరళ్ళ మాధవ్ రావు తదితరులు పాల్గొన్నారు.

రేడియం జాకెట్లు ధరించి విధులకు హాజరుకావాలి

● కమిషనర్ పులి శ్రీనివాసులు


కార్మికులకు రేడియం జాకెట్లు, గ్లౌజులు పంపిణీ చేస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు కార్పొరేషన్, మార్చి 18(ఆంధ్రజ్యోతి) : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని జాతీయ రహదారి వెంట వ్యర్థాలను తొలగించే కార్మికులు రేడియం జాకెట్స్, గ్లౌజులు ధరించి విధులు నిర్వహించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. కమిషనర్ ఆదేశాల మేరకు బయాలజిస్ట్ రామారావు నేతృత్వంలో మంగళవారం కాకాని జంక్షన్ నుంచి బుడంపాడు జంక్షన్ వరకు కార్మికులు జాతీయ రహదారి వెంట ఉన్న వ్యర్థాలను తొలగించారు. కమిషనర్ మాట్లాడుతూ జాతీయ రహదారి వెంట వ్యర్థాలు గుట్టలుగా ఉంటున్నాయని, రాత్రి సమయాల్లో వ్యర్థాలను వేసే వారిని గుర్తించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కార్యక్రమంలో ఎస్ఎస్ రాంబాబు పాల్గొన్నారు.

పట్నంబజార్, లాలాపేటలో ఆక్రమణలు తొలగించుకోవాలి

నగరపాలక సంస్థ పరిధిలోని పట్నంబజార్, లాలాపేటల్లో డ్రెయిన్లు పూర్తి స్థాయిలో ఆక్రమణలు చేసుకోవడం వలన వర్షాకాలంలో సదరు ప్రాంతం ముంపునకు గురవుతుందని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించుకోకుంటే జీఎంసి పట్టణ ప్రణాళిక విభాగం తొలగిస్తుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ హిమని సెంటర్, పట్నం బజార్, లాలాపేట, పూల మార్కెట్ సెంటర్, కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం, బృందావన్ అపార్ట్మెంట్, చాకలి గుంట వరకు పర్యటించి, డ్రైన్ల ఆక్రమణలను నేరుగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ త్వరలో పట్నంబజార్‌లో డ్రెయిన్ల ఆక్రమణలపై ప్రత్యేక డ్రైవ్ చేపడతామన్నారు. గాంధీ పార్క్ దగ్గరలోని పబ్లిక్ టాయిలెట్స్‌ని పరిశీలించి, అధికంగా రుసుం వసూళ్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలో కార్పొరేటర్లు సంకూరి శ్రీనివాసరావు, వేముల జ్యోతి పద్మజ, డీఈఈ నాగభూషణం, బయాలజిస్ట్ రామారావు, ఎస్ఎస్‌లు అయూబ్ ఖాన్, రాంబాబు, ఏతలు, టీపీఎస్‌లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు. చుట్టగుంట దగ్గరలోని అన్న క్యాంటీన్‌ని పరిశీలించి, ఫ్లోరింగ్ మరమ్మతులు, కాంపౌండ్ వాల్ నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మాణిక్యవరప్రసాద్

ఎస్సీ, ఎస్టీలకు వనరుల్లో వాటా కల్పించాలి

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): దళిత ఆదివాసీల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరిస్థితుల మార్పు కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయకుమార్ కోరారు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అధ్యక్షతన ఇన్నర్ రింగ్ రోడ్డులోని డి స్క్వేర్ కన్వెన్షన్ సెంటర్‌లో 'ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక సవాళ్ళు, సమగ్రాభివృద్ధికి దృక్పథాలు, మార్గాలు' పై మంగళవారం రాష్ట్ర సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ 75 సంవత్సరాలు స్వతంత్ర భారత దేశంలో ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వాలు పాలసీలు రూపొందిస్తున్నప్పటికీ అవి అమలు చేయడంలో సరైన కార్యాచరణ లేకపోవడం వల్ల ఆ పథకాలు ఎస్సీ, ఎస్టీలకు అందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి పివి రమేష్ జూమ్‌లో మాట్లాడుతూ కనీస అవసరాలు కూడు, గూడు, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రతీ ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతికపరమైన అంశాలపై ఎస్సీ, ఎస్టీలను కించపరచకూడదని, సమాజంలో అందరిపాత్ర ఉంటుందన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ప్రొఫెసర్ శారదాదేవి, చిట్టిబాబు, చుక్కా నాగభూషణం, మురికిపూడి దేవపాల్, డాక్టర్ బి.రమణమూర్తి, మల్లెల చిన్నప్ప, ఉమామహేశ్వరరావు, చుక్కా శామ్యూల్ అనీల్‌కుమార్, హేమలత తదితరులున్నారు.

డొంకరోడ్డు ఆర్‌యూబీ అప్రోచ్ రోడ్డులో భవనాల తొలగింపు

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): డొంకరోడ్డు మూడొంతెనల ఆర్‌యూబీ వద్ద అప్రోచ్‌రోడ్డులో అడ్డుగా ఉన్న భవనాలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం తొలగించింది. దీంతో అప్రోచ్‌రోడ్డుని మాస్టర్‌ప్లాన్ ప్రకారం వెడల్పు చేసి ఆర్‌యూబీలోకి వాహనాలు సులువుగా వెళ్లేలా చేసేందుకు ఇప్పటివరకు ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. భవనాల తొలగింపు పూర్తి కావడంతో కొద్ది రోజుల్లోనే రోడ్డుని వెడల్పు చేసి సెంట్రల్ డివైడర్‌ని నిర్మాణాన్ని కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం చేపడుతుంది. ఎంతో సున్నితమైన సమస్యను కమిషనర్ పులి శ్రీనివాసులు ఎలాంటి వివాదానికి తావు లేకుండా పరిష్కరించడంతో హర్షం వ్యక్తమౌతున్నది.


మూడు వంతెనల వద్ద భవనాలను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలి

● పీఎఫ్ కార్యాలయం వద్ద పెన్షనర్లు ధర్నా

గుంటూరు(తూర్పు), మార్చి 18(ఆంధ్రజ్యోతి): పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈపీఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.బాబుప్రసాద్ డిమాండ్ చేశారు. ఈపీఎస్ 95 పెన్షనర్లు మంగళవారం స్థానిక కృష్ణనగర్‌లోని పీఎఫ్‌వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బాబుప్రసాద్ మాట్లాడుతూ 2014లో మోదీ తాము అధికారంలోకి వస్తే ఈపీఎస్ 95 పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.3 వేలు ఇస్తామని నమ్మబలికారని, కానీ పదేళ్లు అయినా ఇంత వరకూ పెంచనేలేదన్నారు. ధర్నా అనంతరం పీఎఫ్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. అధ్యక్షుడు కె.శివశంకరరావు, నికల్సన్, వేముల దుర్గారావు, స్టీఫెన్, అబ్రహం లింకన్, కె భాస్కర్‌చంద్, మాగంటి యలమందయ్య, కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ ఇంటర్ కాలేజి సాఫ్ట్‌బాల్ పోటీలు ప్రారంభం

గుంటూరు(విద్య),మార్చి 18(ఆంధ్రజ్యోతి): స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏఎన్‌యూ ఇంటర్ కాలేజి సాఫ్ట్‌బాల్(పురుషులు) పోటీలు ప్రారంభమయ్యాయి. కళాశాల ఛైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడా రంగంలో భారతదేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో చాటే విధంగా క్రీడాకారులు తయారవ్వాలని సూచించారు. "నాకౌట్ కం లీగ్ టోర్నమెంట్" పద్ధతిలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో పాల్గొనేందుకు వివిధ కళాశాలల జట్లు వచ్చినట్లు కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వీ శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్స్ డాక్టర్ పి.గౌరీ శంకర్, డాక్టర్ ఎం.శివరామకృష్ణ, నాగార్జున యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ మెంబర్స్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్, డాక్టర్ ఎం.బుచ్చిబాబు, డాక్టర్ రాజా మెరిసిన్ బాబు, జే.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

వర్గీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలి : గోళ్ళ

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకుంటే లక్ష మందితో రాజధానిలో సభ చేపడతామని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్‌కుమార్ హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణపై రాజీవ్‌రంజన్‌మిశ్రా కమిషన్ ఇచ్చిన నివేదికను రాష్ట్ర కేబినెట్ ఆమోదించిన తీరును నిరసిస్తూ మాల మహానాడు ఆధ్వర్యంలో లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆ సంఘం నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వర్గీకరణ ద్వారా మాల, మాదిగలను విభజించాలని చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దారా హేమప్రసాద్, పిల్లి మేరి, ఏల్చూరి వేణు, రజనీకాంత్, నల్లపు నీలాంబరం, కోటిరత్నం, ముత్యాలరాజు, సురేష్ తదితరులున్నారు.

సామాజిక బాధ్యతతో వాహనాలు నడపండి

● స్పెషల్ డ్రైవ్‌లో స్పీడ్ బైక్ రైడర్‌లకు ఎస్పీ కౌన్సెలింగ్

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో సక్రమంగా వాహనాలు నడపాలని ఎస్పీ సతీష్‌కుమార్ స్పష్టం చేసారు. ఎస్పీ ఆధ్వర్యంలో మంగళవారం ట్రాఫిక్ పోలీసులు హిందూ కళాశాల సమీపంలోని ఎంటీబీ సెంటర్‌లో స్పెషల్ డ్రైవ్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహించారు. ఎస్పీ సతీష్‌కుమార్ స్వయంగా పాల్గొని స్పీడ్ బైక్ రైడర్స్‌కు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎస్పీ మాట్లాడుతూ వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదకర రీతిలో వాహనాలను నడుపుతున్న ఏడుగురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.


స్పీడ్ బైక్ రైడర్‌కు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, ట్రాఫిక్ డిఎస్పీ రమేష్‌బాబు

వివాహిత అనుమానాస్పద మృతి


సృజన మృతదేహం

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : పెళ్ళయిన ఏడాదికే వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నల్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన తమనం వెంకటప్పయ్య, ప్రమీల దంపతుల కుమార్తె సృజనకు నల్లపాడుకు చెందిన అనుగ్రాహికి గత ఏడాది ఫిబ్రవరి 12న వివాహం జరిగింది. పెళ్ళయిన కొద్ది రోజుల నుంచే భర్త అనుగ్రాహి, అత్త జ్యోతి, పెద్ద అత్త బాబి, ఆడపడుచు వాణి అంతా కలసి అదనపు కట్నం కోసం చిత్రహింసలుపెడుతూ శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారన్నారు. అయితే సృజన ఇన్సూరెన్స్ పాలసీ నగదు తనకే కావాలని భర్త బెదిరించాడన్నారు. మంగళవారం ఫోన్ చేసి తన కుమార్తెకు ఆరోగ్యం సరిగా లేదని వెంటనే రమ్మని ఫోన్ చేసి చెప్పారన్నారు. తాము నల్లపాడు వచ్చిచూడగా తమ కుమార్తె మృతదేహం కనిపించిందన్నారు. తమ కుమార్తెను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారన్నారు. మృతురాలి తల్లి ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం వ్యక్తిపై కేసు నమోదు

ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకుని మోసం చేసి వ్యక్తిపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేసారు. అంజనేయపేటలోని రుద్రా ఫౌండేషన్ యజమాని అరమండ రవి కుమార్ అనే అతను 2022వ సంవత్సరంలో ఉద్యోగ అవకాశాలు పేరుతో దిన పత్రికలో ప్రకటన ఇచ్చాడు. ఆ ప్రకటన చూసి పల్నాడు జిల్లా యడ్లపాడుకు చెందిన పాలపర్తి కోటేశ్వరమ్మ, ఆమె భర్త రాంబాబు సదరు రవి కుమార్‌ను కలవగా అతను కలెక్టర్ ఆఫీసులో ఉద్యోగాలు ఇప్పిస్తాను అని మాయమాటలు చెప్పి వారి వద్ద నుండి రూ.5 లక్షల తీసుకున్నాడు. గడ్డల వంశీ వద్ద రూ.3 లక్షలు, గొట్టిపాటి మరియదాసు వద్ద రూ.5 లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇప్పించకుండా మోసం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదం కాదు.. హత్య

● సీసీ కెమెరా ఫుటేజ్‌తో వెలుగు చూసిన నేరం

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని మరో వాహనంపై వచ్చి కాలుతో తన్ని పడేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించి హత్య చేయాలని చూసిన ఘటన సీసీ కెమెరా ఫుటేజితో వెలుగులోకి వచ్చింది. బాధితుడు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అనుమానంతో సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా హత్యాయత్నంగా ఈ ఘటన వెలుగు చూసింది. దీంతో వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసును పట్టాభిపురం స్టేషన్‌కు బదిలీ చేశారు. రాజేంద్రనగర్ ఒకటో లైన్‌కి చెందిన ఎల్లోగి హరికృష్ణ(41) ఈ నెల 9న స్కూటీపై వస్తూ స్తంభాలగరువు మెయిన్ రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయమైంది. వాహనం అదుపు తప్పి ప్రమాదం జరిగి ఉంటుందని వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు భావించి కేసు నమోదు చేశారు. అయితే ఈ నెల 14న హరికృష్ణ భార్య, ఆయన సోదరుడు ప్రమాదం జరిగిన చోట సీసీ కెమెరాలు పరిశీలించగా ఓ వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి హరికృష్ణ ద్విచక్ర వాహనాన్ని తన్నడంతో ఆయన పడిపోయినట్లు గుర్తించారు. దీంతో భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఉద్దేశపూర్వకంగా తన్ని హరికృష్ణ మృతికి కారణమైన వ్యక్తిని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించాలి

గుంటూరు(విద్య), మార్చి 18(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం వెంటనే 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గుంటూరు బ్రాడీపేటలోని యూటీఎఫ్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో మంగళవారం ఆయన మాట్లాడారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారానికి వచ్చి 9 నెలలైనా ఇప్పటికీ 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించకపోవడం దారుణమని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.రాజశేఖర్‌రావు, ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచురణ విభాగం ఛైర్మన్ ఎం.హనుమంతరావు, జిల్లా సహాధ్యక్షులు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తిరునాళ్ల

గుంటూరు(తూర్పు), మార్చి 18(ఆంధ్రజ్యోతి): స్థానిక కొరిటెపాడు, ఆంజనేయపేటలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ- గోపయ్య స్వామి తిరునాళ్ల మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. పూజలలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాదు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆయన చేతుల మీదగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు, నాయకులు వడ్రాణం హరిబాబు. కసుకుర్తి హనుమంతరావు, ఉప్పుటూరి పేరయ్య, వెంకన్న, చిట్టాబత్తున్ని చిట్టిబాబు, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాలను ఆలయ నిర్వాహకులు కన్నసాని విజయ్ కుమార్(రాజా), రవికుమార్, బాజీ పర్యవేక్షించారు.


సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గల్లా మాధవి

నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి బాటలు

● పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ప్రగతి బాటలు వేస్తున్నామని, ఇప్పటికే నియోజకవర్గంలో అభివృద్ధి మార్క్ స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. నియోజకవర్గంలోని 43వ డివిజన్ సాయిబాబా రోడ్డు, ద్వారకా నగర్, కొమ్మినేని నగర్లో రూ.కోటి 79 లక్షల 95వేలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, ఆర్‌సీసీ కల్వర్టుల నిర్మాణానికి మంగళవారం ఆమె శంకుస్థాపన చేశారు. ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని చోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత ఐదేళ్లలో పూర్తవ్వని ఏటీ అగ్రహారం మెయిన్ రోడ్డు, దర్గా పక్క రోడ్డు, కలెక్టరేట్ రోడ్డు, నల్లచెరువు ఎత్తు రోడ్డు, మార్కెట్ సిగ్నల్స్ వద్ద రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొమ్మినేని కోటేశ్వరరావు, ప్రసాద్, జమ్ముల వీరాంజనేయులు, సాయి, మన్నవ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముఖం చెల్లక మనోహర్ రాజీనామా

ప్రజలు వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించారని ముఖం చెల్లక రాజీనామా చేసి, మా ప్రభుత్వం అవమానిస్తుందని వంక చూపటం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే గల్లా మాధవి అన్నారు. కావటి మనోహర్ నాయుడు మేయర్‌గా ఉన్న సమయంలో కార్పొరేషన్ కార్మికులను తన ఇంట్లో సొంత పనులకు వాడుకోలేదా అని నిలదీశారు. దాన్ని ప్రభుత్వం అడ్డుకోవడం మేయర్‌కు గౌరవం ఇవ్వకపోవడం ఎలా అవుతుందో చెప్పాలన్నారు. అధిష్ఠానం ఎవరిని సూచిస్తే వారే మేయర్ అవుతారని చెప్పారు.

గేమ్ చేంజర్‌గా వాట్సాప్ గవర్నెన్స్

● తూర్పు ఎమ్మెల్యే నసీర్


అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సేవలను ప్రజల అరచేతిలోకి తీసుకొచ్చిన వాట్సాప్ గవర్నెన్స్ ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆలోచనలతో ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్‌పై అసెంబ్లీ వేదికగా మంగళవారం ఆయన ప్రశంశల జల్లు కురిపించారు. టెక్నాలజీని ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు, వారికి, ప్రభుత్వానికి మధ్య దూరం తగ్గించేందుకు తీసుకుంటున్న ఈ చర్యలు మార్పునకు నాందిగా, సీఎం చంద్రబాబు ప్రకటించిన స్వర్ణాంధ్ర విజన్- 2047కు దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజాస్వామ్యం అనేందుకు వాట్సాప్ గవర్నెన్స్ నిదర్శనమన్నారు. మన మిత్ర యాప్ ద్వారా పరిపాలన సౌలభ్యం కలుగుతుందన్నారు. గత ప్రభుత్వం మూడు ముక్కలాట పేరిట ప్రభుత్వ యంత్రాంగాన్ని విచ్ఛిన్నం చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను దూరం చేసిందని విమర్శించారు. వాట్సాప్ గవర్నర్స్ ద్వారా 161 సేవలను ప్రారంభించి, 200పైగా సేవలకు పెంచారని తెలిపారు. అరచేతిలో ఒక్క క్లిక్‌తో ప్రభుత్వ సేవలను సత్వరం పొందవచ్చని చెప్పారు. ప్రమాదాలు జరిగినప్పుడు లోకేషన్ షేర్ చేసేలా వాట్సాప్ గవర్నెర్స్‌లో సేవలను అందించగలిగితే అంబులెన్స్, పోలీసు సేవలను తక్షణమే పొందగలిగే అవకాశం ఉంటుందని సభాపతికి విన్నవించారు. వాట్సాప్ గవర్నెన్స్‌తో ప్రజలకు సత్వర సేవలతో పాటు రవాణా ఖర్చులు, సమయం ఆదా అవుతాయని తెలిపారు.

వీరభద్రస్వామి ఆలయానికి శేషయ్య సహాయం


నిమ్మల శేషయ్యను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): అమరావతి మండలం, మండేపూడి గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయం అభివృద్ధి నిమిత్తం టీడీపీ నాయకుడు, ప్రజా వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ నిమ్మల శేషయ్య ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శేషయ్యను ఘనంగా స్వామి వారి వస్త్రాలు, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పమిడిపూల అనిల్ కుమార్, ముక్కంటి ఉమామహేశ్వరరావు, ఇందూరి కిషోర్, మొత్తాని సాంబయ్య, పువ్వాడ అశోక్, ఈనిగంటి శరభలింగం తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు నిర్ణయంపై హర్షం

● సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటంపై అర్బన్ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నాజ్ సెంటర్‌లోని ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన విలేకరుల సమాశంలో వారు మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు గుడివాడ రవీంద్రకుమార్ మాట్లాడుతూ రాజధానిలో పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేయటంతో పాటు పొట్టిశ్రీరాములు స్మృతివనం, మెమోరియల్ స్మారకాన్ని ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించటంపై నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఈరంటి వరప్రసాద్, కొనకళ్ళ సత్యం, కోట శేషగిరిరావు, వనమా నరేంద్ర, మున్నలూరి గౌరీశంకర్, తల్లం శేఖర్, బొలిశెట్టి బాపారావు, మహిళా నాయకులు ఓలేటి షర్మిల, టి నాగలక్ష్మీ తదితరులున్నారు.

పేద ముస్లింలకు మస్తాన్‌వలి రంజాన్ తోఫా పంపిణీ

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): సమాజంలో ప్రజలంతా సోదరభావంతో మెలగాలని మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్‌వలి తెలిపారు. రంజాన్ మాసంలో భాగంగా మంగళవారం పొన్నూరు రోడ్డులోని బారాయిమాంపంజాలో ఉన్న నివాసంలో మస్తాన్‌వలి, ఆయన కుటుంబ సభ్యులు పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వి లక్ష్మణరెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, ముస్లిం మత పెద్దలు జలాలుద్దీన్, మున్వర్ సాబ్, ఉస్మాన్‌రఫేది తదితరులున్నారు.

రైళ్ల సమయపాలనలో నెం 10

● దేశంలోనే గుంటూరు రైల్వే డివిజన్‌కు అరుదైన ఘనత

● ఎక్స్(ట్విట్టర్)లో పోస్టు చేసి అభినందించిన కేంద్ర రైల్వే మంత్రి

● దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో టాప్ పొజిషన్

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రైళ్ల సమయపాలన విషయంలో గుంటూరు రైల్వే డివిజన్ జాతీయ స్థాయిలోనే గుర్తింపు పొందింది. దేశ వ్యాప్తంగా వందల సంఖ్యలో ఉన్న డివిజన్లలో 10వ స్థానంలో నిలిచి దక్షిణ మధ్య రైల్వే జోన్‌కు గర్వకారణంగా నిలిచింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ స్వయంగా మంగళవారం తన ట్విట్టర్(ఎక్స్) ఖాతాలో అభినందిస్తూ పోస్టు చేశారు. కాగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో ఉన్న అన్ని డివిజన్లలో కంటే గుంటూరు అగ్రస్థానంలో నిలవడం మరో విశేషం. దీంతో డివిజన్ అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు.

గుంటూరు రైల్వే డివిజన్‌లో నిత్యం రెగ్యులర్/స్పెషల్ ట్రైన్స్ కలుపుకొని దాదాపుగా 200 వరకు ప్రయాణిస్తున్నాయి. వీటి ల్లో కొన్ని ఇక్కడి నుంచి ప్రయాణం ప్రారంభమయ్యేవి ఉండగా, చాలావరకు ఇతర డివిజన్ల నుంచి వచ్చి వెళుతుంటాయి. గుంటూరు - విజయవాడ, గుం టూరు - తెనాలి మధ్యన డబుల్ ట్రాక్ ఉన్నది. అలానే గుంటూరు నుంచి దిగువమెట్ట వరకు కూడా డబుల్ ట్రాక్ సదుపాయం ఉన్నది. సికింద్రాబాద్ నుంచి గుంటూరుకు ప్రస్తుతానికి సింగిల్ ట్రాక్ మాత్రమే అందుబాటులో ఉన్నది. దీని వలన కొన్ని రైళ్లను లూప్‌లైన్‌లో పెట్టాల్సిన పరిస్థితి. అలానే గూడ్స్ రైళ్ల ద్వారా ఆదాయం సమకూరుతుంది. దీంతో వాటిని కూడా నిర్ణీత సమయానికి నడపాల్సి ఉన్నది. అయినప్పటికీ 95.7 శాతం సమయపాలన సాధించడం విశేషం.

దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో గుంటూరుతో పాటు విజయవాడ, గుంతకల్లు, నాందేడ్, సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లు ఉన్నాయి. అయినప్పటికీ సమయపాలన విషయంలో అన్నింటిని వెనక్కు నెట్టి గుంటూరు అగ్రస్థానంలో నిలవడంపై అంతా ఆశ్చర్యపోతున్నారు. జోన్‌లో గుంటూరు తర్వాత గుంతకల్లు(94.3), హైదరాబాద్(93.6 శాతం), నాందేడ్(92.5) సమయపాలన సాధించాయి.



గుంటూరు రైల్వే స్టేషన్

ఉచిత ప్రయాణంపై.. కసరత్తు

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రస్తుతమున్న సర్వీసులు, భవిష్యత్తులో అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. త్వరలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని ప్రభుత్వం సమాలోచనలు చేస్తున్న విషయం తెలిసిందే. ఉచిత ప్రయాణం నేపథ్యంలో అందుకు అనుగుణంగా అవసరమైన సౌకర్యాలపై ఆర్టీసీ యంత్రాంగం ఫోకస్ పెట్టింది.


గుంటూరులోని ఎన్‌టీఆర్ ఆర్టీసీ బస్టాండ్

● జిల్లా వ్యాప్తంగా లెక్కలు తీస్తోన్న ఆర్టీసీ యంత్రాంగం

● అదనపు బస్సుల అవసరంపై ప్రణాళికలు

● ఓఆర్ మరింత పెరిగే ఛాన్స్

గుంటూరు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బస్టాండ్‌లలో సదుపాయాలు, సర్వీసులు, రద్దీ రూట్‌లలో ప్రయాణాలు వంటి అంశాలపై ఆర్టీసీ కేంద్ర కార్యాలయం నుంచి మౌఖిక ఆదేశాలు జారీ అయినట్లు సమాచారం. దాంతో అధికారులు అదనపు సౌకర్యాలు, సర్వీసులపై ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అద్దెవి కలుపుకొని ఆర్టీసీకి వెయ్యి వరకు సర్వీసులున్నాయి. విభజిత గుంటూరు జిల్లాలో గుంటూరు -1,2 డిపోలతో పాటు తెనాలి, పొన్నూరు, మంగళగిరి డిపోలున్నాయి. అలానే పల్నాడు జిల్లాలో సత్తెనపల్లి, నరసరావుపేట, మాచర్ల, వినుకొండ, చిలకలూరిపేట, పిడుగురాళ్ళ డిపోలుండగా, బాపట్ల జిల్లాలో బాపట్ల, రేపల్లె, చీరాల, అద్దంకి డిపోలున్నాయి. అయితే మహిళలకు పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అవకాశం కల్పించాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల వివరాలు తీస్తున్నారు.

ఓఆర్ మరింత పెరిగే ఛాన్స్

ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణంతో ఆక్యుపెన్సీ రేషియో (ఓఆర్) మరింత పెరగనున్నట్లు అంచనాలు వేస్తున్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఓఆర్ 70 శాతం వరకు ఉంటుందని సమాచారం. మహిళలకు ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి తీసుకొస్తే ఈ రేషియో మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల సంఖ్య మరిన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉందని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు మహిళల రద్దీ అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో అవసరమైన అదనపు సర్వీసులపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే దీనిపై నెల్లూరు జోన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ (ఈడీ) నాగేంద్రప్రసాద్‌తో పాటు జిల్లా ప్రజారవాణాధికారి (డీపీటీవో) ఎమ్ రవికాంత్‌లు ప్రణాళికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు.

పీఎం యోగ అవార్డులు-2025

దరఖాస్తు ప్రక్రియ షురూ

నెలాఖరు వరకే ఛాన్స్

నాలుగు కేటిగిరీల్లో అవార్డులు

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): 2025 ప్రధానమంత్రి యోగా అవార్డుల కోసం కేంద్ర ఆయుష్ శాఖ దరఖాస్తుల స్వీకార ప్రక్రియని ప్రారంభించింది. యోగాని అభివృద్ధి, ప్రమోట్ చేస్తూ సమాజంపై కీలకంగా ప్రభావం చూపుతున్న వ్యక్తులు/సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేయనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఈ అవార్డులను ప్రకటిస్తుంది. జాతీయ వ్యక్తిగత, అంతర్జాతీయ వ్యక్తిగత, జాతీయ సంస్థ, అంతర్జాతీయ సంస్థ కేటిగిరీల్లో నాలుగు అవార్డులు ఇస్తుంది. ఒక్కో అవార్డుకు నగదు బహుమానాన్ని రూ. 25 లక్షలుగా నిర్ణయించడంతో ఏటా ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి కూడా యోగా గురువులు, సంస్థలు దరఖాస్తు చేసు కుంటున్నాయి. ఈ నెల 31వ తేదీతో దరఖాస్తు చేసుకో వడానికి గడువు ముగియనున్నందున ఉమ్మడి గుం టూరు జిల్లా స్టెప్ సీఈవో ఆర్ చంద్రముని సూచించారు.

వ్యాధి నిరోధకత, ఆరోగ్యోన్నతి, జీవనశైలి రుగ్మతలకు అడ్డుకట్ట వేసే గొప్ప సాధనంగా యోగాకు పేరున్నది. 2014 డిసెంబరు 11వ తేదీన వచ్చిన అంతర్జాతీయ విజ్ఞప్తి మేరకు యూఎన్ జనరల్ అసెంబ్లీ ఏటా జూన్ 21వ తేదీని అంతర్జాతీయ యోగ దినోత్సవంగా జరుపుకునేలా తీర్మానం చేసింది. అది మొదలుకొని ఏటా ఇక్కడ నిర్ణీత తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుతున్నారు. యోగ సాధకులే కాకుండా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఎన్‌సీసీ క్యాడెట్‌లు భాగస్వామ్యం అవుతూ మరింత ప్రాముఖ్యాన్ని తీసుకొస్తున్నారు.

కాగా యోగాని మరింతగా ప్రమోట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏటా నాలుగు కేటగిరీల్లో అవార్డులను అందజేస్తూ ప్రోత్సహిస్తున్నది. 40 సంవత్సరాల వయస్సు, యోగా ప్రచారం, అభివృద్ధిలో అద్భుతమైన ట్రాక్ రికార్డు, కనీసం 20 ఏళ్లుగా సేవ చేస్తున్నట్లు అయితే ఆ వివరాలతో దరఖాస్తు చేసుకోవచ్చు.

అవార్డుల కోసం ఒక వెబ్‌సైట్‌ని కూడా కేంద్ర ఆయుష్ శాఖ ప్రారంభించింది. ఇన్నోవేటివ్ ఇండియా.మైజీవోవీ.ఐఎన్/ పీఎం-యోగా-అవార్డ్స్-2025/అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు అవకాశం కల్పించింది. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకార ప్రక్రియ ప్రారంభం కాగా నెలాఖరుతో గడువు ముగిసిపోతుంది. అవార్డులకు ఎంపికైన వాళ్ళ, సంస్థల పేర్లను యోగా దినోత్సవం రోజున కేంద్రం ప్రకటిస్తుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక యోగా సంస్థలు ఉన్న దృష్ట్యా వారంతా దరఖాస్తు చేసుకోవాలని స్టెప్ సీఈవో విజ్ఞప్తి చేశారు.



23న ఏఎన్‌యూ దూరవిద్య ఎంబీఏ, ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్ష

పెదకాకాని, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశ పరీక్ష షెడ్యూల్ విడుదల చేసినట్టు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. ఈ నెల 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేయని అభ్యర్థులు నేరుగా పదో తరగతి, డిగ్రీ ప్రొవిజినల్, మార్కుల జాబితా, ఫొటోతో పాటు సాధారణ ఫీజు రూ.500 చెల్లించి, పరీక్షకు నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఫలితాలను ఈ నెల 25వ తేదీ సాయంత్రం విడుదల చేస్తామని చెప్పారు. కాగా.. ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లు పొందవచ్చు.



నల్లపాడు జీడీసీసీ అధికారుల సస్పెన్షన్ ?

◆ చర్యలకు సిద్ధమయిన అధికారులు

◆ ప్రత్తిపాడు ఎమ్మెల్యే అసెంబ్లీలో ప్రస్తావించడంతో కదలిక

గుంటూరు సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నల్లపాడు జీడీసీసీ బ్యాంకును అక్రమాలకు అడ్డాగా మార్చిన అధికారులను సస్పెండ్ చేసేందుకు రంగం సిద్ధమైంది. జీడీసీసీ బ్యాంకు కు చెందిన మేనేజర్లు, సూపర్వైజర్లు,నోడల్ అధికారులపై వేటు పడనున్నట్లు తెలుస్తుంది.నల్లపాడు జీడీసీసీ బ్యాంకు లో రూ.5 కోట్ల అక్రమాలు జరిగిన విషయాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి రామాంజనేయులు సోమవారం అసెంబ్లీ లో ప్రస్తావించారు. నకిలీ రుణాలు పొందేందుకు సహకరించిన వారిపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. దానిపై స్పందించిన ప్రభుత్వం జీడీసీసీ అధికారులపై వేటు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక మహిళా అధికారిని కూడా సస్పెండ్ చేయనున్నట్లు సమాచారం అందింది.

సింహాద్రి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌ల రద్దు

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట - రావికంపాడు మధ్యన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థకు సంబంధించి నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల దృష్ట్యా సింహాద్రి, ఉదయ్ ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 24 తేదీల్లో గుంటూరు - విశాఖపట్టణం సింహాద్రి, 24, 25 తేదీల్లో విశాఖపట్టణం - గుంటూరు సింహాద్రి, 24న ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రెండు వైపులా రద్దు చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని ప్రయాణీకులు గమనించాలని విజ్ఞప్తి చేశారు.

అలుమ్నికి.. ఆటంకాలు

(5వ పేజీ తరువాయి)

మూటగట్టుకుంటోంది. ఎన్నో వ్యయప్రయాసల కోర్చి కళాశాల పూర్వ విద్యార్థుల విజయగాథలను ఐదు సంకలనాలుగా పుస్తకాల రూపంలో తీసుకొస్తే వాటిని భావితరాలకు అందించడంలోనూ వర్సిటీ నిర్లక్ష్యంపై అలుమ్ని తప్పుబడుతోంది.

పరిగణనలోకి తీసుకోని వర్సిటీ

ఏజీ కళాశాలలో వసతి గృహాల పరిస్థితి దారుణంగా ఉంది. పోతన వసతి గృహం మూతపడగా, వేమన, సిద్ధార్థ హాస్టల్ భవనాలు పెచ్చులూడుతూ విద్యార్థులను భయపెడుతున్నాయి. ఆ ఫొటోలను ఎక్స్‌లో సీఎం చంద్రబాబు ఖాతాకు ట్యాగ్ చేసిన పూర్వ విద్యార్థులు తమ ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్త భవనాల నిర్మాణానికి వర్సిటీ నుంచి నిధుల మంజూరు అంతంత మాత్రంగానే ఉంది. ఈ పరిస్థితుల్లో పూర్వ విద్యార్థుల్లో కొందరు నిధులు ఇవ్వడానికి ఆసక్తి చూపుతున్నారు. అయితే వారిని యూనివర్సిటీ పెద్దలు అసలు పరిగణనలోకి తీసుకోవడంలేదని సమాచారం. సేద్యంలో కాలానుగుణంగా వస్తున్న మార్పులకు తగ్గట్లు బోధనా పద్ధతులలో కూడా మార్పు రావాల్సి ఉంది. ఇందుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు మొదలుకుని ల్యాబ్స్ వరకు అన్ని వర్సిటీనే భరించాలంటే నిధుల కొరత ప్రతిబంధకంగా ఉంది. ఈ పరిస్థితుల్లో నిధులు ఇవ్వడానికి ముందుకొచ్చే పూర్వ విద్యార్థులకు ఉన్న ఇబ్బందులను పరిష్కరించే దిశగా యూనివర్సిటీ ఆలోచన చేయాల్సి ఉంది. వర్సిటీ పెద్దలు చొరవ తీసుకుని అలుమ్నితో సమావేశమై వారి వైపు నుంచి అందాల్సిన సహకారంపై స్పష్టత ఇవ్వగలిగితే భారి విరాళాలు వచ్చే అవకాశం ఉంది.

సిద్ధమౌతున్న సీఆర్‌డీఏ భవనం

(5వ పేజీ తరువాయి)

వచ్చేలా భవనాన్ని 2 లక్షల 43వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో రూపొందిస్తున్నారు. ఈ భవనం గ్రౌండు ఫ్లోర్‌లో ఎంట్రన్స్ లాబీతోపాటు ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, కిచెన్, సర్వర్ రూమ్స్, బ్యాంకు, ఏటీఎం తదితరాలను ఏర్పాటు చేస్తున్నారు. వెనుక భాగంలో ఫైర్ సేఫ్టీ భవనం, పవర్‌హౌస్‌ను నిర్మించనున్నారు. మూడు ఫ్లోర్లను సీఆర్‌డీఏ కేటాయించనుండగా తొలి అంతస్తులో ఐదు సెమినార్ హాల్స్, రిసెప్షన్ ఏరియా, రిజిస్ట్రేషన్ చాంబర్, లంచ్ హాలు ఉంటాయి. 240 సీటింగ్ సామర్థ్యంతో ఏవీ సెమినార్ హాలు సౌండ ప్రూఫ్, ఉడెన్ కార్పెట్ ఫ్లోరింగ్ తో నిర్మిస్తున్నారు. సెకండ్ ఫ్లోర్‌లో కార్యాలయ సిబ్బంది క్యాబిన్లు, ఓపెన్ వర్కు స్టేషన్లు, అడిషనల్ కమిషనరు చాంబర్లు, ఐటీ హబ్, ప్రింటర్ చాంబర్లు ఉంటాయి. మూడో అంతస్తులో కమిషనరు చాంబర్, అడ్మినిస్ట్రేషన్ విభాగం, సిబ్బంది ఓపెన్ వర్కు స్టేషన్లు ఉంటాయి. తర్వాతి రెండు ఫ్లోర్లను ఏడీసీ(అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) కార్యాలయానికి కేటాయించారు. కార్యాలయాల కోసం వినియోగిస్తారు. ఆరు, ఏడు ఫ్లోర్లను ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు ఇవ్వనున్నారు. ఇక ఈ భవనానికి తూర్పు వైపున మూడు, ఉత్తరం వైపున రెండు, పడమర వైపున రెండు లిఫ్టులను ఏర్పాటు చేయనున్నారు.

పనులతో మళ్లీ కళకళ

2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా అమరావతిపై కక్ష కట్టి ఎక్కడికక్కడ పనులు నిలిపివేసింది. ఈ పరిస్థితుల్లో 2024 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి రావడంతో అమరావతిలో మళ్లీ రాజధాని కళ కనిపించడం మొదలైంది. ఈ క్రమంలోనే దాదాపు రూ.40 వేల కోట్లకు పైగా వ్యయంతో పనులను పునఃప్రారంభించేందుకు అధికార యంత్రాంగాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు సన్నద్ధం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చీ రావడంతోనే జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. గతేడాది అక్టోబరు 19న సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవన పనులను పునః ప్రారంభించారు. ప్రస్తుతం దాదాపు సివిల్ పనులు పూర్తి చేశారు. తొలి నాలుగు అంతస్తులలో ఫ్లోరింగ్ పనులు చేస్తున్నారు. ఇంటీరియర్ వర్కులను కూడా సమాంతరంగా చేపట్టారు. ఇంటీరియర్‌లో ఆర్కిటెక్‌కు ప్రాధాన్యమిస్తున్నారు.


2024 అక్టోబరు 16న పూజచేసి భవన పునఃనిర్మాణ పనులను ఆరంభిస్తున్న సీఎం చంద్రబాబు (ఫైల్)

నిబంధనలు కచ్చితంగా అమలుచేస్తున్నాం

సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు

సీఆర్‌డీఏ అధికారులతో సమావేశమైన ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సభ్యులు

అమరావతి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేం దుకు నిర్దేశించిన కార్యక్రమాల అమలు అలాగే ప్రాజెక్టులో భాగంగా తొలి ఏడాది యాక్షన్ ప్లాన్‌పై చర్చల నిమిత్తం ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృంద సభ్యులు సీఆర్‌డీఏ కార్యాలయంలోని ఆడిటోరియంలో మంగళవారం సీఆర్‌డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో సమావేశమయ్యారు. సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబు, అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, మల్లారపు నవీన్‌తో పాటు సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు రాజధాని అమరావతిలో చేపట్టిన పనుల ను గత ఏడాదిలో ఆయా పనులలో సాధించిన పురోగతిని వివరించారు. రాజధాని అభివృద్ధి ప్రాజెక్టులో కీలకమైన అంశాలకు సంబంధించిన డిస్బర్స్ మెంట్, కార్యక్రమం అమలులో పాటి స్తున్న కార్యకలాపాలను అధికారులు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృందానికి వివరించారు.

కమిషనర్ కె.కన్నబాబు మాట్లాడుతూ నిధుల మంజూరుకు ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలను రాజధాని అమరావతి నిర్మాణంలోనూ, ప్రొక్యూర్‌మెంట్, టెండరింగ్, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలులో కచ్చితంగా అమలు చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన బృంద సభ్యులకు ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేస్తామన్నారు. అనంతరం అదనపు కమిషనర్ జి.సాయి సూర్య ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ అమరావతి నిర్మాణానికి భూములిచ్చిన రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు.

ప్రపంచ బ్యాంక్, ఆసియా బ్యాంక్ బృందానికి అమరావతి ప్రాంతంలో అమలవుతున్న సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ కార్యకలాపాల అమలు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలను అమలు చేస్తున్న విధానం గురించి సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు వివరించారు. అమరావతి ప్రాంతంలో అమలు చేస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమాల అమలు, నిర్మాణ కార్యకలాపాలు జరిగే చోట కార్మికుల భద్రతకు అమలు చేస్తున్న కార్యకలాపాలను గురించి ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృంద సభ్యులకు వివ రించారు. తొలిరోజు జరిగిన సమావేశాలలో రాజధాని అమరావతి నిర్మాణ కార్యకలాపాలపై అధికారులు వివ రించిన వివిధ అంశాలు, కార్యాచరణ, ప్రస్తుతం అమలవుతున్న కార్యక్రమాలు, ఫిర్యాదులు పరిష్కరిస్తున్న విధానంపై ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ బృంద సభ్యులు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు.


బ్యాంకు అధికారులతో సమావేశమైన సీఆర్‌డీఏ, ఏడీసీఎల్ అధికారులు

సుర్రుమంటున్న సూరీడు






వేసవికాలం ప్రారంభం అయ్యింది. మార్చి రెండోవారంలో సూరీడు సుర్రుమంటున్నాడు. రెండు, మూడు రోజుల నుంచి ఎండలు ముదురుతుండగా.. ఉదయం పదిగంటల నుంచే సూర్యుడు తన ప్రభావాన్ని చూపుతున్నాడు. జిల్లాలో మంగళవారం మధ్యాహ్నం ఎండ దెబ్బకు, వేడి, ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పలు ప్రాంతాల్లో రోడ్లు నిర్మానుష్యంగా కనిపించగా.. మహిళలు, పిల్లలు ఇబ్బంది పడుతూ కనిపించారు. ఎండ నుంచి రక్షణ కోసం గొడుగులు.. స్కార్ఫ్‌లు వినియోగించారు.

-గుంటూరు, ఆంధ్రజ్యోతి

పశ్చిమ డెల్టాకాల్వకు 216 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకాల్వకు 216 క్యూసెక్కుల సాగునీటిని సోమవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజివద్ద 11.9 అడుగుల నీటి మట్టం ఉండగా, దుగ్గిరాల సబ్‌డివిజన్ నుంచి హైలెవెల్ ఛానల్, రేపల్లె కాల్వకు నీటివిడుదల నిలిపివేశారు. తూర్పుకాల్వకు 90, పశ్చిమకాల్వకు 90, నిజాంపట్నంకాల్వకు 80, కొమ్మమూరు కాల్వకు 304 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు.

రేషన్ కార్డులకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

పెదనందిపాడు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రేషన్ కార్డులు కలిగిన ప్రతిఒక్కరూ ఆధార్ కార్డు నెంబర్‌తో అనుసంధానం చేసుకోవాలని పౌర సరఫరాలశాఖ డీటీ శివశంకర్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు సకాలంలో నిత్యావసరాలను అందజేయాలని చెప్పారు. స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఉండాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రేషన్ షాపు యజమానులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరకు విక్రయించ వద్దు

దుగ్గిరాల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకంటే తక్కువధరకు పెసలు అమ్ముకోనవసరం లేదని మండల వ్యవసాయాధికారి పీ శిరీష అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆమె మాట్లాడుతూ మండలంలో రెండు మూడ్రోజుల్లో పెసర కొనుగోళ్లు ప్రారంభమవుతాయని, రైతుసేవా కేంద్రాల్లో కొనుగోల్లుకై తమ పేర్లను రైతులు రిజిస్టర్ చేయించుకోవాలన్నారు. ప్రస్తుతం పెసలు క్వింటాల్‌కు మద్దతుధర రూ.8,682 ఉందని, దళారుల మాటలు నమ్మి తక్కువ ధరకు విక్రయించవద్దని సూచించారు.

శనగ రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలి

పెదనందిపాడు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): శనగ రైతులు శనగలను విక్రయించుకునేందుకు ఆన్‌లైన్‌లో పేర్లను రైతు సేవా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి సుధారాణి తెలిపారు. మండలపరిధిలోని కొప్పర్రులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై పథకాలు అందిస్తుందని వాటిని సద్వినియోగించుకోవాలన్నారు. త్వరలో శనగ కొనుగోలు కేంద్రం కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు.

105వ రోజుకు కార్మికుల దీక్షలు

తాడేపల్లి టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం తాడేపల్లి ఏసీసీ సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 105వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎన్ సుబ్బారావు, కేజీకే మూర్తి, ఎం గురవయ్య, హగ్గయ్య, కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నేతలు కొర్రపాటి ఆదినారాయణ, అంకయ్య ప్రారంభించారు. చర్చల ద్వారా కార్మికుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం ఆశీర్వాదం, దుర్గాభవాని, శారమ్మ, బుజ్జి, రమణ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

తాడికొండ(దామరపల్లి), మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అప్పుల భారంతో గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ మహిళ మంగళవారం మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దామరపల్లి గ్రామానికి చెందిన వట్టికూటి శ్రీనివాసరావు, మృతురాలు వట్టికూటి అరుణకుమారి(50)లు వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయంలో తీవ్ర నష్టం రావటంతో తనకు ఉన్న మూడెకరాల పొలం విక్రయించి కొంత అప్పులు తీర్చారు. అనంతరం కొన్ని సంవత్సరాలు పొలం కౌలు తీసుకొని వ్యవసాయం చేస్తున్నా.. పంటలు సక్రమంగా పండకపోవటంతో పాటు, పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవటంతో వ్యవసాయంలో నష్టాలు వచ్చాయి. దీంతో తిరిగి అప్పులు పెరిగిపోయాయి. అప్పులు తీర్చే పరిస్థితి కన్పించకపోవటంతో పాటు, కుటుంబపోషణ భారంగా మారటంతో ఈనెల 14వ తేదీన రాత్రి ఇంట్లో గడ్డిమందు తాగి ఆత్మహత్యయత్నం చేసింది. ఇది గమనించిన భర్త శ్రీనివాసరావు హుటాహుటిన గుంటూరు ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లాడు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతిరాలికి కుమారుడు, కుమార్తె ఉన్నారు. భర్త శ్రీనివాసరావు తాడికొండ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వాసు తెలిపారు.

ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి

తుళ్లూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ బోల్తాపడి రైతు మృతి చెందిన ఘటన మంగళవారం పెదపరిమిలో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం నీరుకొండ రోడ్డులో భూమిని సాగు చేసుకుంటున్న రైతు ఘంటమనేని సాంబశివరావు (48)కూలీలకు మంచి నీరు ఇచ్చి తిరిగి వస్తున్న క్రమంలో మైనర్లు స్కూటీ పై అడ్డదిడ్డంగా వచ్చారు. వారిని తప్పించే క్రమంలో సాంబశివరావు నడుపుతున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ట్రాక్టర్ మీద పడటంతో సాంబశివరావు అక్కడక్కడే ప్రాణాలు వదిలాడు. కేసు నమో దు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగా వెంకటేశ్వర్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు కుమార్తె ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌లను దుగ్గిరాల పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. గొడవర్రు, పెదకొండూరు పరిసరాలలోని రీచ్‌ల నుంచి ఇసుకను అక్రమంగా తవ్వి మండల గ్రామాలకు తరలిస్తున్న సమాచారంతో నిఘాపెట్టి నాలుగు ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్ వెంకటరవి తెలిపారు.

సమీక్షలతో లోకేశ్ బిజీ బిజీ


ఎంటీఎంసీ పరిధిలో భూగర్భ డ్రైనేజి వ్యవస్థ ఏర్పాటు గురించి మంత్రి నారాయణ, అధికారులతో కలిసి సమీక్షిస్తున్న మంత్రి లోకేశ్

మంగళగిరి, మార్చి 18(ఆంధ్రజ్యోతి): మంగళగిరి శ్రీలక్ష్మీ నృసింహస్వామి వారి దేవాలయాన్ని రూ. వందల కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రసాద్ వంటి కొన్ని పథకాల నుంచి మంగళగిరికి పెద్దఎత్తున నిధులను రాబట్టేందుకు లోకేశ్ విశేషంగా ప్రయత్నిస్తున్నారు. ఈ తన ప్రయత్నాల్లో కొంత పురోగతిని సాధించడంతో ఆయన మంగళవారం రాత్రి మంగళగిరి దేవస్థానం అభివృద్ధి గురించిన మాస్టర్ ప్లాన్‌పై దేవదాయశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎగువసన్నిధిలో ఉన్న శ్రీపానకాల నృసింహస్వామి, కొండ శిఖరాన ఉన్న గండాలయస్వామి, దిగువ సన్నిధిలో ఉన్న శ్రీలక్ష్మీ నృసింహస్వామి వార్ల ఆలయాల అభివృద్ధికి సంబంధించిన పలు డిజైన్లను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు మంత్రి లోకేశ్‌కు వివరించారు. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణం, యాత్రీకుల వసతి, పార్కింగ్, ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్ల గురించి మంత్రి లోకేశ్ అధికారులకు పలు సూచనలు చేశారు. వీలైనంత త్వరగా డిజైనులు పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు సన్నాహక ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చే ఏడాదిలోగా మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఆలయ అభివృద్ధి పనులు పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ఇదే సందర్భంలో మంగళగిరిలో ఎకో పార్కు అభివృద్ధిని గురించి కూడ మంత్రి అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి, దేవదాయశాఖ కమిషనరు రామచంద్రమోహన్, ఎస్ఎంజీ కన్సల్టెంట్ మూర్తి, ఏపీటీడీసీ ఈడీ శేషగిరిరావు, మంగళగిరి దేవస్థానం ఈవో రామకోటిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు శ్రీనివాస దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండు డ్రైనేజిపై సమీక్ష

మంగళగిరిలో అండర్‌గ్రౌండు డ్రైనేజి, తాగునీటి పథకాలు, స్మార్ట్ వాటర్ ప్రాజెక్టులకు సంబంధించి వచ్చే మేనెలలో పనులను ఆరంభించబోతున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఈ పనులన్నింటిని ఏడాదిలోగా పూర్తిచేసేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కూడ ఆయన ఆదేశించారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన మంగళగిరి క్షేత్రాభివృద్ధిని గురించి అధికారులతో చర్చించిన అనంతరం ఎంటీఎంసీ పరిధిలో చేపట్టబోతున్న యూజీడీ, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టులను గురించి కూడ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో పురపాలకశాఖమంత్రి పీ నారాయణ కూడ పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో వుంచుకుని ఆయా ప్రాజెక్టుల డీపీఆర్‌లను పకడ్బందీగా రూపొందించాలన్నారు. ఆయా ప్రాజెక్టులతోపాటు సమాంతరంగా అండర్‌గ్రౌండు గ్యాస్, విద్యుత్‌లైన్ల పనులను కూడా చేపట్టాలని సూచించారు. చరిత్రలో ఎన్నడూలేని విధంగా మంగళగిరి ప్రజలు రాష్ట్రంలో తనను మూడో అత్యధిక మెజారిటీతో గెలిపించి తనపై చాల పెద్ద బాధ్యత పెట్టారన్నారు. ఈ కారణంగా మంగళగిరిని పెద్దఎత్తున అభివృద్ధి చేయాలని తాను సంకల్పంగా తీసుకున్నానని లోకేశ్ చెప్పారు. ఈ సమీక్షలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రధాన కార్యదర్శి సురేష్‌కుమార్, సీఆర్డీఏ కమిషనరు కన్నబాబు, ప్రజారోగ్యశాఖ చీఫ్ ఇంజనీరు మరియన్న, ఎంటీఎంసీ కమిషనరు షేక్ అలీంబాషా, ఏపీయూఐఏంఎల్(యూజీడి) కమిషనరు రాజేష్‌బాబు, డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్టు కన్సల్టెంట్ అశోక్‌రాజు, సీఆర్డీయే డైరెక్టర్ వీ సునీత పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రిపై సమీక్ష

అనంతరం ఆయన ఎంటీఎంసీ పరిధిలోని చినకాకాని కేన్సర్ ఆసుపత్రి ప్రాంగణంలో రూ.53 కోట్ల వ్యయంతో నిర్మించనున్న వంద పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని గురించి కూడా సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఈ ఆసుపత్రి నిర్మాణం చాల ప్రతిష్ఠాత్మకంగా జరగాలన్నారు. ప్రస్తుతానికి జీ+1 రూపంలో నిర్మిస్తున్న ఈ భవనాన్ని భవిష్యత్తులో జీ+3కి విస్తరించేలా నిర్మాణపనులను చేపట్టాలని సూచించారు. మంగళగిరి వంద పడకల ఆస్పత్రిని ట్రెడిషనల్‌గా కాకుండా సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా రూపొందించాలన్నారు. నిర్మాణ పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడరాదన్నారు. ఇటీవలి కాలంలో డ్రగ్ అడిక్షన్ కేసులు ఎక్కువగా వస్తున్నందున ఆస్పత్రిలో ప్రత్యేకంగా ఓ డీఅడిక్షన్ సెంటర్‌ను ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీఎస్ఎంఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎస్ఈ చిట్టిబాబు, మంగళగిరి ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ స్నేహరాజ్, అభివృద్ధి కమిటీ సభ్యులు మాజేటి వంశీకృష్ణ, మాగంటి ప్రసాద్, రాజనాయుడు, భారతీదేవి, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశిష్ట సంఖ్యతో రైతుకు మేలు

- ఆధార్ తరహాలో 11 అంకెల నంబరు
- ఆర్ఎస్‌కేల ద్వారా ప్రక్రియ ప్రారంభం
- త్వరగా రైతులు నమోదు చేసుకోవాలి


గ్రామసచివాలయంలో నమోదు చేసుకుంటున్న రైతులు (ఫైల్)

పెదనందిపాడు, మార్చి 18(ఆంధ్రజ్యోతి): రైతులకు ఆధార్ తరహాలో గుర్తింపును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. భూమి ఉన్న ప్రతి రైతుకు ఫార్మర్ రిజిష్టర్ పేరుతో 11 అంకెలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు నేరుగా వారికి సమకూరుతాయి. మండలంలోని ఆయా రైతు సేవాకేంద్రాల్లో వ్యవసాయ శాఖ అధికారులు నమోదు ప్రక్రియ చేపట్టారు. ఇప్పటికే ఈ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుంది. రైతు సేవా కేంద్రాల వద్ద ఆధార్ కార్డు అనుసంధానం చేసిన ఫోన్ నెంబర్, పట్టాదారు పాసు పుస్తకం తీసుకుని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నట్లుయితే ఆ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. దానిని వ్యవసాయశాఖ సిబ్బందికి తెలియజేస్తే వారు 11 అంకెల గుర్తింపు నెంబరు వస్తుంది. ఆయా గ్రామాల్లో లేనివారు సైతం ఆర్ఎస్‌కే సిబ్బందికి వివరాలు తెలియజేసి నమోదు చేసుకోవాలని చెప్పారు. రైతుల వివరాలు సక్రమంగా ఉంటేనే ఈ సంఖ్యకు అర్హులు అవుతారని తెలిపారు. మండలంలోని 17 గ్రామాల్లో 12 వేల హెక్టార్ల భూమి కలిగిన సుమారు 13 వేల మంది రైతులు ఉన్నట్లు వ్యవసాయశాఖ సిబ్బంది తెలిపారు.

తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి : ఏవో

రైతులు తప్పనిసరిగా ఈ విశిష్ట నెంబర్‌కు నమోదు చేసుకోవాలని దీని వల్ల ప్రభుత్వ పథకాలు, సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, రుణాలపై రాయితీల వంటి రైతుల ఖాతాల్లో జమ చేస్తారు. విపత్తులు పంట నష్టపరిహారం పొందేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సొంత భూమి కలిగిన రైతులకు విశేష సంఖ్య ఇస్తున్నామని ఆ తరువాత కౌలు రైతులకు వ్యవసాయ ఆధారిత వృత్తుల్లో ఉన్న వారికి కూడా ఈ అవకాశం కల్పిస్తారు.

యూపీహెచ్‌సీలో డ్రోన్ వైద్యసేవలకు శ్రీకారం


డ్రోన్ పనితీరును పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

మంగళగిరి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎయిమ్స్ వైద్యశాల సహకారంతో మంగళగిరి గణపతినగర్‌లోని ఇందిరానగర్ యూపీహెచ్‌సీలో మంగళవారం డ్రోన్ వైద్యసేవలు ప్రారంభమయ్యాయి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే విజయలక్ష్మి ఈ డ్రోన్ వైద్యసేవలను ప్రారంభించి డ్రోన్ పనితీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎయిమ్స్ పైలట్ ప్రాజెక్టుగా ఇందిరానగర్ యూపీహెచ్‌సీ నుంచి డ్రోన్ సేవలను ప్రారంభించారన్నారు. ప్రతి మంగళవారం డ్రోన్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. యూపీహెచ్‌సీలో అందుబాటులో లేని హెచ్‌బీఏ-1సీ (షుగర్) పరీక్షకు సంబంధించిన రక్త నమూనాలను రోగుల నుంచి సేకరించి డ్రోన్ సాయంతో ఎయిమ్స్‌కు పంపిస్తామన్నారు. రిపోర్టులను మెయిల్ ద్వారా యూపీహెచ్‌సీకి పంపిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎయిమ్స్ సీఎఫ్‌ఎం విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ శరణ్య, నర్సింగ్ ఆఫీసర్ రవి తదితరులు పాల్గొన్నారు.

యూపీహెచ్‌సీకి రోటరీ చేయూత

ఇందిరానగర్ యూపీహెచ్‌సీకి మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరికరాలు, గర్భిణులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ ఆస్పత్రికి రోటరీ క్లబ్ వైద్య పరికరాలతోపాటు ఇనుప ర్యాకు, ట్యూబ్‌లైట్లు, వాటర్ ట్యాబ్ వంటి వస్తువులను అంద జేసిందని చెప్పారు. గర్భిణులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారని, ఇలాగే ప్రతి నెలా జరిగే ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం ద్వారా గర్భిణులకు పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూపీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ పీ అనూష, రోటరీ పీడీజీ అన్నే రత్నప్రభాకర్, మంగళగిరి కార్యదర్శి అందె మురళీమోహన్, కోశాధికారి వడ్లమూడి శ్రీనివాసరావు, రేవంత్, శ్రీనివాసరావు, బిక్షారావు తదితరులు పాల్గొన్నారు.

చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతాం

● ఎంటీఎంసీ కమిషనర్ ఎస్‌కే అలీంబాషా


రోడ్లను శుభ్రం చేస్తున్న ఎంటీఎంసీ అధికారులు, సిబ్బంది

తాడేపల్లి టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి పట్టణాన్ని చెత్తరహిత పట్టణంగా తీర్చిదిద్దుతామని ఎంటీఎంసీ కమిషనర్ ఎస్‌కె అలీంబాషా అన్నారు. మంగళవారం పట్టణంలోని బైపాస్ రోడ్ ప్రాంతంలో సీఎస్ఆర్ కళ్యాణ మండపం, ఆశ్రమం ప్రాంతాల్లో ఎంటీఎంసీ సిబ్బందితో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. పట్టణంలోని అన్ని సచివాలయాల పరిధిలో చెత్తను పూర్తిగా తొలగించడమే తమ ధ్యేయమన్నారు. ప్రజలు తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, అదనపు కమిషనర్ శకుంతల స్థానికులు వై ప్రసాద్, వై బాలకృష్ణ, దొంతిరెడ్డి సాంబిరెడ్డి, గొర్ల వేణుగోపాలరెడ్డి, బీ శివ రాజేష్ కుమార్‌రెడ్డి, కే ప్రసాద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ మంగళగిరికి సహకరించాలి

మంగళగిరి సిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి - తాడేపల్లి నగర పాలక సంస్థను చెత్తరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా కోరారు. స్వచ్ఛ మంగళగిరిలో భాగంగా మంగళవారం పట్టణంలోని 3వ వార్డు గండాలయ పేట, ఘాట్ రోడ్డు, కరెంటు ఆఫీస్, తాడేపల్లి పట్టణంలోని రెండో వార్డులో అధికా రులు, కూటమి నేతలు ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. రోడ్లను శుభ్రం చేసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు స్వచ్ఛ మంగళగిరిపై అవగాహన కల్పి స్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కమిషనర్ అలీం బాషా మాట్లాడుతూ మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో ఎంటీఎంసీని చెత్త రహితంగా తీర్చి దిద్దుతామన్నారు.

సామాజిక మాధ్యమాలతో లైంగిక వేధింపులపై అవగాహన


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు

తాడేపల్లి (ప్రాతూరు), మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సమాజంలో నేడు చిన్న పెద్ద తేడా లేకుండా సామాజిక మాధ్యమాల వినియోగం జీవితంలో భాగమైందని అయితే కొంత మందికి సోషల్ మీడియాపై పూర్తి అవగాహన లేకపోవడంతో దీనిని చెడుకు వినియోగించడం వల్ల తీవ్ర ఇబ్బందికరమైన పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందని కేఎల్‌యూ విద్యార్థి విభాగాధిపతి కేఆర్ఎస్ ప్రసాద్ అన్నారు. మంగళవారం తాడేపల్లి మండలం ప్రాతూరులో కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో లంటీర్లు ఇంటింటికి తిరిగి మహిళలు, చిన్నారులకు ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర సామాజిక మాధ్యమాలపై అవగాహన కల్పించారు. సరైన అవగాహన లేకుండా సోషల్ మీడియాలో ఖాతాలు తెరవకూడదని, వ్యక్తిగత వీడియోలు, ఫొటోలు, మెసేజ్‌లు ఇవ్వకూడదని ఎవరైనా దుర్వినియోగం చేస్తామని బెదిరించినా, అసత్యాలు ప్రచారం చేసినా టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి, ఫీల్డ్ కోఆర్డినేటర్ సురేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వి జోనితిన్ తదితరులు పాల్గొన్నారు.

పనుల కోసం చాలా దూరం వెళుతున్నాం

దుగ్గిరాల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధిహామీ పనులు కల్పించకపోవడంతో తాడికొండ, పొన్నెకల్లు మండలాలకు పనుల కోసం ఆటోల్లో తరలివెళుతున్నామని చెబుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అన్నారు. దుగ్గిరాలలోని గణేష్‌పురంలో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాచైతన్యయాత్ర మంగళవారం నిర్వహించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న జెట్టి బాలరాజు మాట్లాడుతూ మురుగునీటి పారుదల సమస్యతో దోమల బెడద ఎక్కువైందంటున్నారన్నారు. కౌలురైతు కార్డులు చాలా మందికి ఇవ్వలేదని, బ్యాంకు రుణాలు అందడంలేదని చెబుతున్నారని అన్నారు. గొర్రెపాటి శ్రీనివాసరావు, భీమవరపు అమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి : ఎంఈవో


విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేస్తున్న ఎంఈవో

కాకుమాను, మార్చి 18(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధులను చేయాలని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ అన్నారు. మండల పరిధిలోని పెద్దివారిపాలెం ఎంపీపీ పాఠశాలలో మంగళవారం చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈవో పాఠశాలలోని విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థుల పఠనా సామర్థ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చేతన ఫౌండేషన్ ఛైర్మన్ రవికుమార్, మాధవిలు విద్యార్థులకు పరీక్ష కిట్లను ప్రధానోపాధ్యాయుడు ఈవూరి శ్రీనివాస్‌తో కలసి పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతానికి ఎస్ఎంసీ సభ్యులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రతి రోజు విద్యార్థులు పాఠశాలకు హాజరవ్వాలని తెలిపారు. గైర్హాజరు అయితే తల్లిదండ్రులకు తెలియజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు శంకరరావు, సీఆర్పీలు సురేంద్ర, చలపతిరావు, జమాయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ప్రజా చైతన్య యాత్రలు

పెదనందిపాడు మార్చి 18(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పాలపర్రు, రాజుపాలెం గ్రామాల్లో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్రను మంగళవారం నిర్వహించారు. గ్రామంలో తిరుగుతూ ప్రజలు నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ కాలనీలో డ్రైనేజ్ సమస్య ఉందని ముస్లిం కాలనీలో రహదారులు నిర్మాణం, ఉపాధి హామీ పథకం కూలీలకు ఆరు వారాలుగా వేతనాలు అందడం లేదని స్థానికులు సీపీఎం నాయకులకు వివరించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకుంటే పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దొప్పలపూడి రమేష్‌బాబు, జంపని రామారావు, కొత్త వెంకట శివరావు, దేవరకొండ శ్రీనివాసరావు, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

చేనేతల సంక్షేమానికి కట్టుబడిన మంత్రి లోకేశ్

● టీటీడీ పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి


చేనేత కార్మికులకు మిఠాయిలు పంచుతున్న జానకీదేవి

మంగళగిరిసిటీ, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా మంత్రి నారా లోకేశ్ చేనేత కార్మికుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని టీటీడీ పాలక మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి చెప్పారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం పట్టణంలో చేనేత కార్మికులను కలిసి మిఠా యిలు పంచిపెట్టారు. జానకీదేవి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నేతృత్వంలోని మంత్రిమండలి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలోని చేనేత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పొట్లాబత్తుని లక్ష్మణరావు, ఉద్దంటి గాంధీ, గంజి లక్ష్మయ్య, బిట్రా నాగేశ్వరరావు, అడిగోపుల శ్రీనివాసరావు, కొన్నెల పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ రుణాలు : ఉండవల్లి శ్రీదేవి


సమావేశంలో మాట్లాడుతున్న ఉండవల్లి శ్రీదేవి

తాడేపల్లి టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ సామాజికవర్గంలోని అర్హులైన వారందరికి లోన్లు ఇచ్చే అవకాశాలను పరిశీలిస్తున్నట్టు మాదిగ కార్పొరేషన్ ఛైర్మన్ ఉండవల్లి శ్రీదేవి తెలిపారు. మంగళవారం తాడేపల్లి బైపాస్ రోడ్‌లోని ఆమె కార్యాలయంలో కార్పొరేషన్ అధికారులు ఇద్దరు ముఖ్య బాధ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పేదలను ఆర్థికంగా పరిపుష్టి చేయడమే తమ లక్ష్యం అన్నారు. కార్పొరేషన్ మేనేజర్ కృష్ణవేణి, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

మలినేనిలో డేటా అనలైజింగ్‌పై బూట్ క్యాంపు


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ, మలినేని పెరుమాళ్ళు తదితరులు

వట్టిచెరుకూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి) : నేడు శరవేగంగా మారుతున్న ఆర్థిక ప్రపంచంలో డేటా అనలైటింగ్స్ కీలక పాత్ర కానున్నదని జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ అన్నారు. మండలంలోని పుల్లడిగుంట సమీపంలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నుంచి ఈనెల 20వ తేదీ వరకు జేఎన్‌టీయూకే సహకారంతో ఐఎస్ఈఏ ఫేజ్ - 3 ప్రాజె క్ట్ స్పాన్సర్ చేస్తున్న ఐదు రోజుల బూట్ క్యాంపు డేటా అనలై జింగ్‌తో ఆర్థిక నిర్ణయాలు, విప్లవాత్మక మార్పులు అంశాలపై నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 50 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా జేఎన్‌టీయూకే రెక్టార్ కేవీ రమణ, మలినేని విద్యాసంస్థల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు, ప్రెజెంటర్స్‌గా ఐఐటీ మద్రాసు యూనివర్శిటీ నుంచి అనిరుద్, భరత్‌చంద్ర లు పాల్గొని జ్యోతి ప్రజ్వలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి రమణ మాట్లాడుతూ శరవేగంగా మారుతున్న ఆర్థిక ప్రపంచంలో బేటా అనలైటింగ్స్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జే అప్పారావు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్స్ జీ రామస్వామి, కే శ్వేత, వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

సంపాదించిన దాంట్లో కొంత దానం చేయాలి

● ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్


ఇన్‌చార్జి ఎంపీపీ జబీన్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న మహిళా సర్పంచులు, ఎంపీటీసీలు

దుగ్గిరాల, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రంజాన్ మాసం తాము సంపాదించిన దాంట్లో ఎంతో కొంత దానధర్మాలు చేయాలని చెబుతోందని ఇన్‌చార్జి ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కార్యదర్శులు, ఇతర అధికారులకు ఇఫ్తార్‌ను మంగళవారం ఏర్పాటు చేశారు. ఇఫ్తార్‌ను పురస్కరించుకుని జబీన్, సాదిక్ దంపతులను సహచర మహిళలు, మండల అధికారులు సత్కరించారు. జబీన్ మాట్లాడుతూ రంజాన్ మాసమంతా ఆధ్యాత్మిక చింతనతో ఖురాన్ పఠనంతో నెలంతా గడుపుతామని, సాటివారిని ప్రేమతో చూడటం, తమకు తోచిన సాయం చేయడమే లక్ష్యంగా గడపాలని ఖురాన్ చెబుతోందన్నారు. ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు, ఎంఈవో కే శ్రీనివాసరావు, ఏవో శిరీష, పలువురు ఏఈలు, ఏపీఎం సురేష్, ఏపీవో మధుబాల తదితరులు పాల్గొన్నారు.

బీసీల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

● నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివం


సమావేశంలో మాట్లాడుతున్న నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ సదాశివం

మంగళగిరి, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని ఏపీ నాయీబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం చెప్పారు. మంగళగిరి నాయీబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సదాశివం మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బీసీలను నమ్మించి నట్టేటా ముంచిందన్నారు. ఆదరణ పథకాన్ని నిలిపివేసి చేతి వృత్తులను, కులవృత్తులను దారుణంగా దెబ్బ తీసిందని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆదరణ-3 పథకానికి బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు, అలాగే బీసీల సంక్షేమం కోసం రూ.47,456 కోట్లు కేటాయించిందని చెప్పారు. దేవాలయాల పాలక మండళ్లలో సభ్యులుగా నాయీబ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. అనేక నామినేటెడ్, ప్రభుత్వ పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టారన్నారు. సమావేశంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు మున్నంగి శివశేషగిరిరావు, మద్దిరాల గంగాధర్, సంఘం మంగళగిరి అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

పొన్నూరు టౌన్ (చేబ్రోలు), మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న సంఘటనలో ఇద్దరు గాయపడిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలో ప్రధాన రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో నారాకోడూరుకు చెందిన తాడిబోయిన రామాంజనేయులతోపాటు మరో వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను వడ్లమూడిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రమాదంపై చేబ్రోలు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలి: బషీర్

తెనాలి అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని బాధితులు, ఏజెంట్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు షేక్ బషీర్ కోరారు. గాంధీనగర్‌లోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, బుధవారం విజయవాడలో బాధితుల పాదయాత్ర జరుగుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఏజెంట్లు, బాధితులు తరలిరావాలని కోరారు. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న ప్రభుత్వాలు తమ గోడు పట్టించుకోవడం లేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు తమ సమస్యలు పరిష్కరిస్తామని వాగ్దానం చేసిందన్నారు. కూటమి నాయకులు అగ్రిగోల్డ్ బాధితులు, ఏజెంట్లకు న్యాయం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. బొల్లిముంత కృష్ణ, రాఘవ, అరుణకుమారి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

నేడు బహిరంగ వేలం

పొన్నూరు టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సహస్ర లింగేశ్వరస్వామి, వీరాంజనేయస్వామి ఆలయాలలో బుధవారం బహిరంగ వేలం జరపనున్నట్లు ఆలయ ఈవో గద్దే అమర్‌నాథ్ మంగళవారం తెలిపారు. కేశఖండన చేసుకునే హక్కు, దేవస్థానంకు అవసరమైన ప్రసాదం, సరుకులు, ఎలక్ట్రికల్ సామానులు, నూతన వస్త్రాలు, ఇతర వస్తువులు సరఫరా చేయడంకోసం బుధవారం బహిరంగ వేలం, సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

పార్కుల వేళల్లో మార్పులు

తెనాలి, మారీసుపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పట్టణ పురపాలక సంఘం పరిధిలోని పార్కుల వేళల్లో మార్పు చేసినట్లు అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనింగ్) పవార్ స్వప్నిల్ జగనాథ్ మంగళవారం తెలిపారు. ప్రతిరోజు ఉదయం గం.5.00 నుంచి గం. 9.30వరకు, మధ్యాహ్నం 1.00 నుంచి రాత్రి 8.00 గంటల వరకు అందుబాటులో ఉంటాయని అసిస్టెంట్ కలెక్టర్ స్వప్నిల్ జగనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు


వీరరాఘవరావు (ఫైల్ ఫొటో)

తెనాలి రూరల్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు రూరల్ పోలీసులు తెలిపారు. మండలంలోని అంగలకుదురు గ్రామానికి చెందిన తిరుమలశెట్టి వీర రాఘవయ్య (58) మార్చి 8న ఏలూరు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లాడు. పదిరోజులు గడిచినా తిరిగిరాకపోవడం, సెల్‌ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో బంధువులను తెలిసిన వారిని విచారించినా అతడి ఆచూకీ లభించలేదు. దీంతో కుటుంబ సభ్యులు మంగళవారం రూరల్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రతాప్ కుమార్ పేర్కొన్నారు.

అభిరుచి ఉన్న రంగంలో విద్యార్థులు రాణించాలి

● దిలీప్‌రాజా

తెనాలి అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతో పాటు తమకు అభిరుచి ఉన్న రంగంలో రాణించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని సినీ దర్శకుడు దిలీప్ రాజా చెప్పారు. విజ్ఞాన యాత్రలో భాగంగా వేమూరు నుంచి వచ్చిన విద్యార్థులకు పెదరావూరు సినీ స్టూడియో చూపించి చిత్రీకరణ అంశాలు వివరించారు. నాగరికత పెరిగే కొద్దీ కళలు, సాహిత్యం అంతరించిపోతుందని, ఈ పరిస్థితుల్లో విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను మరిచిపోకూడదన్నారు. ఇప్పటివరకు తాము తీసిన చిత్రాలను బయోపిక్‌లను విద్యార్థులకు వివరించి ఏ రంగంలో ఎలాంటి ఉపాధి అవకాశాలు ఉన్నాయో అవగాహన కల్పించారు. నరేష్, మణివరన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

● మండల వైద్యాధికారి సుమంత్

కొల్లిపర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న మెడికల్ క్యాంపులను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి సుమంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని దావులూరిపాలెంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించారు. వైద్యాధికారులు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేసి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం వలన దీర్ఘకాలిక రోగాలను గుర్తించవచ్చునన్నారు. ప్రతి నెల నిర్వహించే ఎఫ్‌పీసీ క్యాంపులో మంచంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్ళి వైద్య సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పీ భారతి, ఏఎన్ఎం లలిత, హెల్త్ అసిస్టెంట్ సుదర్శన్, డీఈవో బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు ప్రశాంతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

టిడ్కో గృహ లబ్ధిదారులకు బ్యాంకర్ల నోటీసులు

● గృహాలు అప్పచెప్పకుండానే రుణాలు చెల్లించమనటంపై లబ్ధిదారుల లబోదిబో
● అటు అద్దె భారంతోనూ ఇక్కట్లు
● సొంతింటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూపులు
● మంత్రి చొరవ తీసుకోవాలని పలువురి వినతి


అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాల మధ్య పెరిగిన పిచ్చిమొక్కలు

తెనాలి, మారీసుపేట, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పూలే కాలనీలో నిర్మించిన టిడ్కో గృహ లబ్ధిదారులకు బ్యాంకర్ల నుంచి రుణాలు చెల్లించాలంటూ నోటీసులు వస్తుండటంపై లబోదిబోమంటున్నారు. తెనాలి ప్రాంతంలో పూలే కాలనీలో దాదాపుగా 1008 కుటుంబాలు నివసించేలా 2018లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు శ్రీకారం చేట్టారు. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు టీడీపీ ప్రభుత్వ హయాంలో టిడ్కో గృహ సముదాయ భవన నిర్మాణాలను షేర్‌వాల్ టెక్నాలజీతో చేపట్టారు. దాదాపుగా 70 శాతం మేర పనులు పూర్తయ్యే సరికి వైసీపీ ప్రభుత్వం అధికారంలో రావడంతో ఎక్కడి పనులు అక్కడ నిలిచిపోయాయి. వైసీపీ టిడ్కో గృహాల నిర్మాణ పనులపై పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో పేదల సొంతింటి కల సాకారానికి నోచుకోలేదు. ఆ గృహ సముదాయానికి టీడీపీ ప్రభుత్వం నాంది పలికిందని పనులు పూర్తిచేస్తే చంద్రబాబుకు మంచి పేరువస్తుందన్న ఉద్దేశంతో జగన్‌మోహనరెడ్డి ప్రభుత్వం ఈ గృహాలను పాడుపెట్టింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ పనులకు వినియోగించిన ఐరన్ ఇతర మెటీరియల్స్ చోరీలకు గురికావడం, చుట్టూ పరిసరాలు పిచ్చి మొక్కలతో, విషపురుగులతో నిండి అడవిని తలపిస్తూ భయానకంగా మారాయి.

ఇతర అవసరాలకు నిధుల మళ్లింపు

వైసీపీ ప్రభుత్వం గృహ లబ్ధిదారులకు అసంపూర్తి నిర్మాణాల కోసం బ్యాంకు లోనులు ఇప్పించి వాటిని ప్రభుత్వం ఇతర అవసరాలకు వినియోగించడంతో లబ్ధిదారులు రుణాలు చెల్లించాలంటూ బ్యాంకర్ల నుంచి నోటీసులు వస్తున్నాయి. దీంతో వారు మానసిక క్షోభకు గురవుతున్నారు. ఇప్పటికే లబ్ధిదారులు అద్దె ఇళ్లల్లోనే కాలం గడుపుతున్నారు. ఇటు అద్దెలు, అటు బ్యాంకర్ల రుణాలు చెల్లించలేక సతమతవుతున్నారు. గృహాలను పూర్తిచేసి, తమకు అప్పగించకుండానే రుణాలు చెల్లించమంటే ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను ప్రభుత్వం త్వరితగతిన ప్రారంభించాలని పలువురు లబ్ధిదారులు కోరుతున్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి మనోహర్ ఈ సమస్యపై దృష్టి సారించి నిలిచిపోయిన గృహ నిర్మాణ పనులను తిరిగి ప్రారంభించి పూర్తిచేస్తే, తమకు సొంతింటి కల నెరవేరటంతో పాటు అద్దె భారం తొలగిపోతుందని లబ్ధిదారులు కోరుతున్నారు.

తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటిన విజ్ఞాన్ విద్యార్థులు


ప్రతిభ చూపిన విద్యార్థులతో వీసీ నాగభూషణ్, తదితరులు

గుంటూరు (విద్య), మార్చి 18 (ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు అస్మిత ఖేలో ఇండియా తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్, ఖేలో ఇండియా సమర్పణలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెనాలిలోని ఎన్‌టీఆర్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో తమ విద్యార్థులు 11 పతకాలను కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఇందులో 1 బంగారు పతకం, ఐదు రజత పతకాలు, ఐదు కాంస్య పతకాలు ఉన్నాయని తెలిపారు. 62కేజీల విభాగంలో అషాంటే (మెకానికల్, మొదటి సంవత్సరం) అనే విద్యార్థిని బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. 67 కేజీల విభాగంలో ఎండీ.క రిష్మా (సీఎస్ఈ, రెండో సంవత్సరం), 62 కేజీల విభాగంలో పి.వెంకటకామ్య (సీఎస్ఈ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో ఎన్.యగ్నస్ (బీఫార్మసీ, రెండో సంవత్సరం), 73 కేజీల విభాగంలో కళాజోత్స్న (సీఎస్ఈ, రెండో సంవత్సరం), 53 కేజీల విభాగంలో టి.భవ్యశ్రీ (సీఎస్ఈ, మొదటి సంవత్సరం) అనే విద్యార్థులు రజత పతకాలతో సత్తాచాటారని పేర్కొన్నారు. 53కేజీల విభాగంలో కే.సాయి వర్షిణి (సీఎస్ఈ డేటా సైన్స్ మొదటి సంవత్సరం), 67 కేజీల విభాగంలో ఎల్.తేజస్విని (సీఎస్ఈ ఏఐఎంఎల్, రెండో సంవత్సరం), 46కేజీల విభాగంలో పి.వీణా మాధురి (బయోటెక్నాలజీ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో వి.నిఖిల (బయోటెక్నాలజీ, రెండో సంవత్సరం), 67 కేజీల విభాగంలో సి.పద్మిని (బయో టెక్నాలజీ, మొదటి సంవత్సరం) కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరెక్టర్లు, విద్యార్థులు అభినందించారు.

సచివాలయం సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

ఎంపీడీవో విజయలక్ష్మి


సచివాలయంలో రికార్డులను తనిఖీచేస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

కొల్లిపర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతగా పని చేయాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చక్రాయపాలెం, కొల్లిపర సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. సచివాలయాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదప్రజలకు అందేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు.

కార్యక్రమంలో ఈవోపీఆర్డీ భార్గవ్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

మున్నంగి ఇందిరా కాలనీలో చర్చి నిర్మాణం నిలిపివేయాలి

● తహసీల్దార్‌కు గ్రామస్థుల వినతి

కొల్లిపర, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మున్నంగి ఇందిరా కాలనీలో అక్రమంగా చర్చి నిర్మాణం చేస్తున్నారని, దానిని నిలిపివేయాలని మంగళవారం మండల కేంద్రం కొల్లిపర రెవెన్యూ కార్యాలయం వద్ద మున్నంగి గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. ఇందిరా కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్మాణం చేపట్టడం వలన భవిష్యత్తులో అనేక ఇబ్బందులు వస్తాయని మున్నంగి గ్రామానికి చెందిన కొంతమంది మహిళలు తహసీల్దార్ సిద్ధార్థకు, ఎంపీడీవో విజయలక్ష్మికి వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రాన్ని అందజేసిన వారిలో దూస శ్రీలక్ష్మి, రాజమండ్రి మాధవి, దాది లక్ష్మి, మున్నంగి పద్మావతి, మర్రి రమా, కంచర్ల మాధవి, మున్నంగి యుగంధర్, దాది సుధాకర్, మర్రి నవీన్‌కుమార్, ఊలిసి పూర్ణ, దాది శ్రీనివాసరావు, దామర్ల కోటేశ్వరరావు, కుంచాల పణి, మున్నంగి తిరుపతయ్య, రాజమండ్రి మీరయ్య, దాది కోటయ్య తదితరులు ఉన్నారు.


తహసీల్దార్ సిద్ధార్థకు వినతి పత్రాన్ని అందజేస్తున్న మున్నంగి గ్రామస్థులు

వివాహిత అనుమానాస్పద మృతి

● భర్తే హత్య చేశాడని మహిళ తల్లిదండ్రుల ఆరోపణ


మృతి చెందిన సృజన

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన నల్లపాడు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతురాలి బంధువుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామానికి చెందిన తమనం వెంకటప్పయ్య, ప్రమీల దంపతుల కుమార్తె సృజనకు నల్లపాడుకు చెందిన అనుగ్రాహికి గత ఏడాది ఫిబ్రవరి 12న వివాహం జరిగింది. పెళ్ళయిన కొద్ది రోజుల నుంచే భర్త అనుగ్రాహి, అత్త జ్యోతి, పెద్ద అత్త బాబి, ఆడపడుచు వాణి అంతా కలసి అదనపు కట్నం కోసం చిత్రహింసలు పెడుతూ వేధిస్తున్నారు. మా తల్లిదండ్రులకు అదనపు కట్నం ఇచ్చే స్థోమత లేదంటున్నా వేధిస్తున్నారంటూ గత డిసెంబరులో ఇంటికి వచ్చి తన గోడు వెళ్ళబోసుకుంది. సర్దిచెప్పి అత్తింటికి పంపగా ఇక నుంచి పుట్టింటికి వెళ్ళడానికి వీలు లేదు. ఇక్కడ విషయాలు మీ అమ్మ వాళ్ళ ఇంటిలో చెప్పడానికి వీలులేదని బెదిరించారు. అయితే సృజన చిన్నప్పటి నుంచి ఆమె పేరుతో ఇన్సూరెన్స్ పాలసీ కడుతున్నామని, అది ఈ ఏడాది గడువు పూర్తయిందన్నారు. అయితే ఆ డబ్బు తీసుకోవడానికి తన కుమార్తెను ఆదివారం ఇంటికి రమ్మన్నానని తల్లి చెప్పింది. అయితే ఆ డబ్బు మొత్తం తనకే కావాలని, లేకపోతే నీ అంతు చూస్తానని భర్త బెదిరించినట్లు తెలిపింది. దీంతో సోమవారం వస్తానని, ఇంతలో మరోసారి ఫోన్ చేసి తన భర్త డబ్బులు తీసుకురమ్మని గొడవపడుతున్నాడని చెప్పిందన్నారు. దీంతో వారిద్దరు వస్తారని రెండు రోజులుగా ఎదురుచూస్తుండగా మంగళవారం మధ్యాహ్నం అత్తింటివారు ఫోన్‌చేసి మీ కుమార్తెకు ఆరోగ్యం సరిగా లేదని వెంటనే రమ్మని ఫోన్‌చేసి చెప్పారన్నారు. తాము నల్లపాడు వచ్చిచూడగా తమ కుమార్తె మృతదేహం కనిపించిందన్నారు. తమ కుమార్తెను ఇన్సూరెన్స్ డబ్బుల కోసం హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారన్నారని యువతి బంధువులు ఆరోపించారు. తల్లి భర్త, ఇరువురు అత్తలు, ఆడపడుచులు కలసి చంపారని మృతురాలి తల్లి ప్రమీల ఇచ్చిన ఫిర్యాదు మేరకు నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఎన్నికల అధికారి టీవీ విజయలక్ష్మి

రెండు కిలోమీటర్ల దూరంలో పోలింగ్ కేంద్రం

● నియోజకవర్గ ఎన్నికల అధికారి విజయలక్ష్మి

పొన్నూరు టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): ఓటర్ల గృహాల నుంచి రెండు కిలోమీటర్ల దూరంలోపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు నియోజకవర్గ ఎన్నికల అధికారి, డీఆర్‌డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి అన్నారు. పొన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ 800 నుంచి 1200 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాలలో నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఓటరు ఇంటి నుంచి 2 కిలోమీటర్ల పరిధిలో ఉన్న చిరునామాలను గుర్తించి ఆ ప్రాంతాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఏప్రిల్ 15న బూత్ లెవల్ అధికారులకు, నియోజకవర్గస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఆమె చెప్పారు. 18సంవత్సరాలు నిండిన పౌరులు ఓటరుగా నమోదు చేసుకోవాలని, అర్హత పొందిన ప్రతి ఒక్కరితో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఫాం7 ద్వారా మృతిచెందిన ఓటర్ల ఓటును తొలగించాలని ఫాం8 ద్వారా ఓటు హక్కు బదలాయింపు, అర్జీ దాఖలు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో పెదకాకాని తహసీల్దార్ కృష్ణకాంత్, చేబ్రోలు తహసీల్దార్ కే.శ్రీనివాసశర్మ, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ల రమేష్‌బాబు, డీటీ రాజారమేష్ మోహన్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు

విలీనంపై కసుకర్రులో గ్రామసభ

పొన్నూరు టౌన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పురపాలక సంఘంలో విలీనంపై మంగళవారం మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. పురపాలక సంఘంలో కసుకర్రు గ్రామాన్ని విలీనం చేస్తూ 2020లో అప్పటి వైసీపీ పాలకులు ఉత్వర్వులు జారీచేశారు. దీనిపై గ్రామస్థులు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ప్రస్తుతం ప్రభుత్వం గ్రామస్థుల అభిప్రాయాలను తెలుసుకోవాలని అధికారులను ఆదేశించగా ఈ గ్రామసభ నిర్వహించారు. అయితే పురపాలక సంఘంలో గ్రామ విలీనానికి వ్యతిరేకంగా గ్రామస్థులు తీర్మానం చేసినట్లు సమాచారం. గ్రామసభలో పంచాయతీరాజ్ అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


అసంపూర్తిగా నిర్మించిన రహదారి

నాజరుపేటలో అసంపూర్తిగా రహదారి నిర్మాణం

తెనాలి అర్బన్, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): నాజరుపేటలో రెండు రహదారుల మధ్య కొద్ది దూరం రహదారి నిర్మాణం వదిలివేశారు. జంపని డ్రెయిన్ వెంబడి గతంలో కొంతదూరం రహదారిని నిర్మించారు. ఆ తరువాత ఏర్పడిన కాలనీకి రహదారి సౌకర్యం కల్పించారు. ఈ రెండు రోడ్లకు మధ్య 40 అడుగుల మేరకు రహదారి కలపకపోవడంతో గుంతలమయంగా మారింది. ఈ మార్గంలో వెళ్లేవారు తక్కువ ఎత్తులో ఉన్న రహదారిపై దిగుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. మునిసిపల్ అధికారులు స్పందించి లోలెవల్‌లో ఉన్న రహదారిని వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

బాలల సంరక్షణ పథకాలు సక్రమంగా అమలు చేయాలి: కలెక్టర్

గుంటూరు, మార్చి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బాలల సంరక్షణ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుచేసి సత్ఫలితాలు సాధించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశంలో కలెక్టర్ నాగలక్ష్మి అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల రక్షణ చర్యలు సక్రమంగా అమలు కోసం ప్రతి గ్రామ, వార్డు స్థాయిలో బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. 15 రోజులకు ఒకసారి కమిటీలు వాటి పరిధిలోని బాల, బాలికల రక్షణ, పునరావాసం, విద్యా, వైద్యం తదితర అంశాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పీడీఓం ఉమా దేవి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

కఠెవరంలో 'గ్రామీణ వ్యవసాయ అనుభవం'


గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

తెనాలి రూరల్, మార్చి18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కఠెవరంలో బాపట్ల ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ అనుభవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గ్రామంలో పర్యటించి ప్రదర్శనగా తిరుగుతూ రైతులకు నూతన సాగు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించారు. వ్యవసాయంలో సాగుచేపట్టిన పంటపై రైతులు ముందుగానే అవగాహన పెంచుకుని తదనంతరం సాగుకు ఉపక్రమిస్తే పెట్టుబడితగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. గ్రామస్థాయిలో పంట పంపిణీ, లింగనిష్పత్తి, వృత్తి విభజన, రైతుల వర్గీకరణ వంటి అంశాలను చార్ట్‌రూపంలో చిత్రీకరించారు. అలాగే 2016-2024 వరకు మొక్కజొన్న దిగుబడిలో వచ్చిన మార్పులను విశ్లేషిస్తూ టైమ్‌లైన్ అనాలిసిస్ చేశారు. గ్రామ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అధ్యయనం చేసి సమస్యా వృక్షం రూపంలో మూల కారణాలను కనుగొన్నారు. గ్రామ వ్యవసాయ వనరులను గుర్తించేందుకు గ్రామ మ్యాపింగ్, రైతుల ప్రయాణ మార్గాలను అంచనా వేయడానికి మొబిలిటీ మ్యాప్‌ను రూపొందించారు. రైతులకు గ్రామంలో రైతు సేవా కేంద్రాల ద్వారా సాగు మెళకువలు తెలిపేలా వ్యవసాయశాఖ అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసిందని వారి సలహాలు, సూచనలు మేరకు సాగు చేపట్టాలని వివరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకురాలు వాణి, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.